10 . 09. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 103 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## గ్రామాల అభివృద్ధికి రూ 13.78 కోట్లు విడుదల

- ఆదిలాబాద్ శాసనసభ్యుడు పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**

గ్రామాల్లోని పలు కాలనీ లలో అభివృద్ధి పనుల కోసం ఎస్సీ సబ్ ప్లాన్ కింద రూపాయలు 13.78 కోట్లు విడుదల అయ్యాయని ఆదిలాబాద్ శాసనసభ్యుడు పాయల్ శంకర్ తెలిపారు గత కొన్ని సంవత్సరాల నుంచి కాలనీలో





## రాధాకృష్ణన్‌కు అభినందనల వెల్లువ

- రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9( వెలుతురు):**
భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్‌ను ప్రధాని మోడీ సహా విపక్ష నేతలు అభినందించారు. మంగళవారం జరిగిన ఎన్నికలో ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థి బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల తేడాతో

## భారత్ ఫ్యూచర్ సిటీ-అమరావతి-బందరు పోర్ట్

- 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి మంజూరు చేయండి....
- ఆర్ఆర్ఆర్ (నార్త్) పనుల ప్రారంభానికి అనుమతులు ఇవ్వండి
- మన్ననూర్-శ్రీశైలం నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతించండి
- హైదరాబాద్-మంచిర్యాల మధ్య నూతన గ్రీన్‌ఫీల్డ్ రహదారి మంజూరు చేయండి
- జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వినతి

**ఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 09:**
భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్ వరకు 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి వెంటనే అనుమతులు మంజూరు చేయాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం కూడా తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాజధానుల మధ్య గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించాల్సి ఉందని సీఎం గుర్తు చేశారు. తెలంగాణకు సముద్ర రేవు లేనందున.. బందరు పోర్ట్ వరకు సరకు రవాణాకు వీలుగా గ్రీన్ ఫీల్డ్ రహదారి మంజూరు చేయాలని కోరారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ రహదారిలో 118 కిలోమీటర్లు తెలంగాణలో ఉంటుందని... మిగతా భాగం ఏపీలో ఉంటుందని సీఎం వివరించారు. జాతీయ రహదారుల శాఖ మంత్రి



- కేంద్ర మంత్రి బండి సంజయ్..





## ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నిక

- 452 ఓట్లు పొందిన రాధాకృష్ణన్
- సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్9( వెలుతురు):**
ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపొందారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియ

## డీసెంబర్ 2027 నాటికి ఎస్.ఎల్.బి.సి పూర్తి

- ఉమ్మడి నల్లగొండ జిల్లా సస్యశ్యామలనికి ప్రణాళికలు
- పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి రూట్ మ్యాప్
- కొత్తగా మంజూరు అయిన ఎత్తిపోతల పధకాల పూర్తికి చర్యలు
- అటవీశాఖ అనుమతులు సత్వరమే పూర్తి చేయాలి
- భూసేకరణను వేగవంతం చేయాలి
- పునరావాస ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలి
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**

2027 డిసెంబర్ మాసాంతానికి ఎస్.ఎల్.బి.సి పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. తద్వారా నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు సమృద్ధిగా అందించడంతో పాటు సురక్షితమైన త్రాగునీరు అందిస్తామని ఆయన పేర్కొన్నారు.



## ఈ ఫార్ములా.. ఓ లొట్టపీసు కేసు



- మరోమారు నోరు పారేసుకున్న కెటిఆర్
- పాలమూరుకు దగా చేశారని రేవంత్‌పై విమర్శలు


**హైదరాబాద్,సెప్టెంబర్ 9( వెలుతురు):**
తనపై పెట్టిన ఫార్ములా-ఈ కేసు ఒక లొట్టపీసు కేసు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోసారి చెప్పారు. ఈ విషయంలో లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధం అని, సిఎం రేవంత్‌రెడ్డి లై డిటెక్టర్ పరీక్ష సిద్ధమా అంటూ సవాలు విసిరారు. ఈ పరీక్షతో ఎవరు ఏమిటో ప్రజలే నిర్ణయిస్తారని చెప్పారు. హైదరాబాద్‌కి ఫార్ములా- ఈ రేసు తీసుకురావడానికి తాను అన్ని ప్రయత్నాలు చేశానని చెప్పారు. ఈ రేసు కోసం ప్రభుత్వం నుండి రూ. 46 కోట్లు- ఇవ్వాలని తానే ఆదేశాలు ఇచ్చానని, ఆ డబ్బులు నేరుగా నిర్దేశిత ఖాతాలోకి

## నేపాల్‌లో ముదిరిన రాజకీయ సంక్షోభం

- దేశ అధ్యక్షుడు,ప్రధానులతో సహా మంత్రుల రాజీనామా
- కర్ఫ్యూను కూడా లెక్కచేయకుండా ఆందోళనలు

**ఖాట్మండ్,సెప్టెంబర్ 9( వెలుతురు):**
నేపాల్ లో రాజకీయ సంక్షోభం, యువత హింసాత్మక ఆందోళనల నేపథ్యంలో ప్రధాని కేపీ శర్మ ఓలి ,నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పాడెల్ తమ పదవులకు రాజీనామా చేశారు. జనరల్ జెడ్ యువత నిరసనలు హింసాత్మకంగా మారడంతో దేశం అట్టుడికి పోతోంది. దీంతో ప్రధాని, నేపాల్ అధ్యక్షుడు రాజీనామా చేయక తప్పలేదు. నేపాల్





(మొదటి పేజీ తరువాయి..)

## గ్రామాల అభివృద్ధికి రూ 13.78 కోట్లు విడుదల

మురికి కాలువలు ఇతర రోడ్ల అభివృద్ధి కోసం పలు గ్రామాల నుంచి వచ్చిన వినతి మేరకు నిధుల విడుదలకై ప్రతిపాదించగా జిల్లాకు ఎస్సీ సబ్ ప్లాన్ కింద కింద నిధులు విడుదల కావడంతో అభివృద్ధి పనులకు మార్గం సుగమం అయిందని ఆయన అన్నారు గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నిధుల విడుదలకు కృషి చేయడం పట్ల షెడ్యూల్ కులాల వారు హర్షం వ్యక్తం చేశారు కాలనీలో మురికి కాలువ లేక ఇటీవల కురిసిన వర్షాలతో దుర్గంధం పేరుకుపోయిందని సమస్యలున్న గ్రామాలను గుర్తించి వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే అన్నారు

## కష్టపడి పనిచేస్తే పదవులు దక్కుతాయనడానికి రామచంద్రరావు ఉదాహరణ

**న్యూఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 09:**

బీజేపీ స్టేట్ చీఫ్ ఎన్. రామచంద్రరావు పార్టీకి చేసిన సేవలు, త్యాగాలు, ప్రజల కోసం చేసిన పోరాటాలు అనేకం. కష్టపడి పనిచేస్తే పదవులు దక్కుతాయనడానికి రామచంద్రరావు ఉదాహరణ అని కేంద్ర మంత్రివర్యులు , బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఇంకా బండి సంజయ్ కుమార్ ఏమన్నారంటే ....ఎంతో మంది కార్యకర్తలు అరెస్టైతే కోర్టుల్లో వాదించి వారిని విడిపించిన నాయకుడు రామచంద్రరావు. బీజేపీలో అద్భుతమైన లీగల్ టీం ఉంది. కాంగ్రెస్ కు సరైన లీగల్ టీం లేదు కాబట్టే అన్నింట్లోనూ ఫెయిలవుతున్నారు. రామచంద్రరావు అధ్యక్షుడు కావడం కార్యకర్తల్లో విశ్వాసం ఏర్పడింది. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా రామచంద్రరావు నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం. రామచంద్రావు ఆధ్వర్యంలో గొల్లకొండ కోటపై కాషాయ జెండా ఎగరేయడం తథ్యం.బీఆర్ఎస్ పార్టీ పేరెత్తితే జనం అసహ్యించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీతో కుమ్మక్కై వత్తాసు పలుకుతున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లను గెలిపించి రామచంద్రరావుకు అప్పగిస్తా. పోటీ చేసే అభ్యర్థులను గెలిపించే బాధ్యత నాది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ సింబల్ పై పోటీ చేసే బీజేపీ అభ్యర్థులను గెలిపించండి. ఏ గ్రామంలోనైతే బీజేపీ అభ్యర్థిని ఎంపీటీసీగా గెలిపించుకుంటారో... ఆ గ్రామానికి 5 లక్షల రూపాయలు ఇస్తా. ఏ మండలంలోనైతే బీజేపీ అభ్యర్థిని జడ్పీటీసీని గెలిపించుకుంటారో ఆ మండలానికి 10 లక్షలు ఇస్తా. దీంతోపాటు మొన్నటి దాకా సర్కార్ స్కూళ్లలో చదివే టెన్త్ క్లాస్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసినం. బీజేపీని గెలిపించిన వెంటనే 9వ తరగతి విద్యార్థులకు కూడా త్వరలోనే సైకిళ్లను ఇస్తా. మోదీ బర్త్ డే కానుకగా వాటిని పంపిణీ చేస్తా. వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే 1 నుండి 6వ తరగతి చదివే విద్యార్థులందరికీ మోదీ కిట్స్ ఇస్తా.

## రాధాకృష్ణన్‌కు అభినందనల వెల్లువ

గెలుపొందారు. ఈ క్రమంలోనే రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, పలువురు ముఖ్యమంత్రులు, భాజపా నేతలు తదితరులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆయనకు అభినందనలు తెలిపారు. మరోవైపు.. ఆయన సొంత రాష్ట్రం తమిళనాడులో పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. ప్రజా జీవితంలో రాధాకృష్ణన్ దశాబ్దాల అనుభవం దేశ పురోగతికి దోహదపడుతుంది. ఆయన పదవీకాలం విజయవంతంగా, ప్రభావవంతంగా కొనసాగాలని - రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆకాంక్షించారు. సమాజ సేవకు, పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు రాధాకృష్ణన్ తన జీవితాన్ని అంకితం చేశారు. రాజ్యాంగ విలువలను బలోపేతం చేసే, పార్లమెంటరీ కార్యకలాపాలను సమర్థంగా నిర్వహించే అత్యుత్తమ ఉపరాష్ట్రపతిగా నిలుస్తారని విశ్వసిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. సమాజంలోని అట్టడుగు స్థాయి నుంచి ఎదిగిన నేత రాధాకృష్ణన్. ఆయన సూక్ష్మబుద్ధి, పాలనపారమైన అనుభవం పార్లమెంటరీ ప్రజాస్వామ్య బలోపేతానికి, అణగారిన వర్గాల అభివృద్ధికి తోడ్పడుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. నూతన ఉపరాష్ట్రపతి పార్లమెంటరీ సంప్రదాయాల నైతికతను కాపాడుతారని ఆకాంక్షిస్తున్నాం. అధికారవర్గం ఒత్తిళ్లకు తలొగ్గకుండా.. ప్రతిపక్షాలకు సమాన అవకాశాలు, గౌరవం అందిస్తారని ఆశిస్తున్నాం అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం.. ఆయన పట్ల దేశ ప్రతినిధుల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తెలిపారు.

## ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నిక

సాయంత్రం 5 గంటలకు ముగియగా, ఓట్ల లెక్కింపు అనంతరం రాత్రి 7:30 గంటలకు ఫలితాలు వెలువరించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా, ఇండీ కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు- వచ్చాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికలో మొత్తం 97 శాతం పోలింగ్ నమోదైంది. 768 మంది ఎంపీలు ఓటు- హక్కు వినియోగించుకున్నారు. 13 మంది మినహా మిగతా ఎంపీలంతా ఓటు వేశారు. ఇలా ఉండగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో అధికార ఎన్‌డిఎ కూటమి నుంచి సీపీ రాధాకృష్ణన్, ఇండీ కూటమి నుంచి బి.సుదర్శన్‌రెడ్డి పోటీ- చేసిన సంగతి తెలిసిందే.ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరులో అంతిమ విజయం బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ నే వరించింది. భారత రాష్ట్ర సమితి, బీజేడీ, శిరోమణి అకాలీదళ్ సభ్యులు ఓటు వేయలేదు. ఉపరాష్ట్రపతి అభ్యర్థులుగా ఎన్డీయే తరపున సీపీ రాధా కృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పోటీ- చేశారు. పార్లమెంట్ నూతన భవనంలోని 'ఎఫ్-101 వసుధ'లో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టారు. అధికార ఎన్డీయే కూటమి తరపు సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి నుంచి బి. సుదర్శన్ రెడ్డి పోటీలో ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం.. మంగళవారం సాయంత్రం 5గంటలకు పోలింగ్ ముగిసింది.. సాయంత్రం 6 గంటలకు ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టారు. 96 శాతం మంది సభ్యులు ఓటు- హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల సంఘం పార్లమెంట్ భవనం లోపల పోలింగ్ బూత్‌లను ఏర్పాటు- చేసింది.లోక్‌సభ,రాజ్యసభ సభ్యులు తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది. బ్యాలెట్ రహస్య ఓటు- ద్వారా జరుగుతుంది.లెక్కింపు పూర్తయిన తర్వాత సాయంత్రం తర్వాత ఫలితాలు ప్రకటించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఓటింగ్ మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. ప్రధానిమోదీ మొదటి ఓటు- వేశారు. రహస్య బ్యాలెట్ విధానం ద్వారా నిర్వహించే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పార్లమెంటు- సభ్యులు పార్టీ విప్‌లకు కట్టు-బడి ఉండరు. ఎన్నికలకు ముందు బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ,కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు రెండూ తమ ఎంపీలతో ఈ పక్రియ గురించి వారికి వివరించడానికి సమావేశాలు నిర్వహించి మాక్ పోల్స్ నిర్వహించాయి.

## ఈ ఫార్ములా.. ఓ లొట్టపీసు కేసు

చేరాయని తెలిపారు. ఇందులో రూపాయి కూడా ఎక్కడా తారుమారు కాలేదని, ప్రతి రూపాయికి లెక్క ఉందని అన్నారు. అలాంటప్పుడు అవినీతి ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రాసిక్యూషన్ చేసినా, ఛార్జిషీట్లు- వేసినా ఏమీ చేయలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, గ్యారెంటీలపై పోరాడుతామని పునరుద్ఘాటించారు. గతంలో రూ. 50 లక్షల నోట్ల కట్టలతో కెమెరాలకు అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి గురించి కూడా ప్రజలు తెలుసుకుంటారని అన్నారు. ప్రజల సమస్యల నుండి దృష్టి మళ్లించడానికి ప్రభుత్వం ఫార్ములా-ఈ కేసును ముందుకు తెచ్చిందని ఆరోపించారు. కానీ తాము మాత్రం ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని కెటిఆర్ స్పష్టం చేశారు. ఇకపోతే పాలమూరు ప్రాజెక్టు వెనుకబాటు-కు కాంగ్రెస్, టిడిపి కారణమని గతంలో సిఎం రేవంత్ రెడ్డి అన్నారని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి మీద ఆశతో పాలమూరు ప్రజలు 12 సీట్లు- ఇచ్చారని అన్నారు. జడ్చర్లలో కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి చేసి ఇచ్చామని, మిగతా 10 శాతం పనులు పూర్తి చేస్తే 12 లక్షల ఎకరాలకు నీరు అందుతుందని తెలియజేశారు. కాంగ్రెస్ వచ్చి 22 నెలలు గడిచినా పాలమూరుకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో లో 10 మంది ఎమ్మెల్యేలు చేరారని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారని, 10 మంది ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకోవడానికి మొహమాటం ఎందుకు? అని కెటిఆర్ నిలదీశారు. కాంగ్రెస్ లో చేరిన 10 మంది ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని దురవస్థ వాళ్లదని ఎద్దేవా చేశారు. పిసిసి అధ్యక్షుడి స్టేట్ మెంట్ ను తాము సుప్రీంకోర్టు ముందుంచుతామని అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఎట్టి పరిస్థితుల్లోనూ చర్యలు తీసుకోవాల్సిందేనని సూచించారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని సిగ్గులేకుండా పార్టీ మారలేదని చెప్తున్నారని మండిపడ్డారు. పార్టీ మారకుంటే బిఆర్ఎస్ఎల్పికి ఎందుకు రావట్లేదు? అని కెటిఆర్ ప్రశ్నించారు.

# భారత్ ఫ్యూచర్ సిటీ-అమరావతి-బందరు పోర్ట్

నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఢిల్లీలోని ఆయన నివాసంలో మంగళవారం రాత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల నిర్మాణం, అనుమతులు, పనుల వేగవంతంపై కేంద్ర మంత్రితో చర్చించారు. హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డుకు (నార్త్) 90 శాతం భూ సేకరణ పూర్తయినందున వెంటనే ఫైనాన్షియల్, క్యాబినెట్ అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రి గడ్కరీని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కోరారు. ఆర్ఆర్ఆర్ (నార్త్)కు సమాంతరంగా ఆర్ఆర్ఆర్ (సౌత్) పనులు చేపట్టాలని..ఇందుకుగానూ వెంటనే అన్ని అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌ను ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీశైలంతో అనుసంధానించే మన్ననూర్-శ్రీశైలం రహదారి అమ్రాబాద్ టైగర్ రిజర్వు పరిధిలో ఉన్నందున నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే ఏపీలోని కృష్ణపట్నం రేవుతో పాటు మార్కాపురం, కంభం, కనిగిరి,



నెల్లూరులకు రాకపోకలు సులువవుతాయని సీఎం తెలిపారు. రావిర్యాల-ఆమన్‌గల్-మన్ననూర్ నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారిని నిర్మించాలని కేంద్ర మంత్రి గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్-మంచిర్యాల మధ్య ఉన్న రాజీవ్ రహదారిపై వాహన రద్దీ అధికంగా ఉన్నందున హైదరాబాద్-మంచిర్యాల మధ్య నూతన గ్రీన్‌ఫీల్డ్ రహదారిని మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సీఆర్ఐఎఫ్ కింద రూ.868 కోట్లతో పంపిన రహదారుల పనులను మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు. సీఆర్ఐఎఫ్ పనులకు వారంలోపు అనుమతులు ఇస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీ-అమరావతి-బందరు పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ రహదారికి సంబంధించి తమ శాఖ అధికారులను హైదరాబాద్‌కు పంపుతానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. ఈ అంశంపై ఎన్‌హెచ్, ఎన్‌హెచ్ఏఐ అధికారులతో ఈ నెల 22వ తేదీన హైదరాబాద్‌లో సమీక్ష నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి గడ్కరీకి తెలిపారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, రేణుకా చౌదరి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కే.ఎస్.శ్రీనివాస రాజు, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, పీసీసీఎఫ్ డాక్టర్ సి.సువర్ణ, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయకర్త డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# తెలంగాణలో విద్యాభివృద్ధికి అండగా నిలవండి...

**- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వినతి**

**- యంగ్ ఇండియా స్కూళ్లు, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి రూ.30 వేల కోట్ల వ్యయం..**

**ఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 09:**

తెలంగాణ విద్యా రంగంలో సమూలమార్పులు తేవడానికి తాము చేస్తున్నకృషికి మద్దతు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లోని పిల్లలకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో నార్త్ బ్లాక్‌లోని ఆమె కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమావేశమయ్యారు. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మించనున్నట్లు సీఎం తెలిపారు. ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని... మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయన్నారు. ఒక్కో పాఠశాలలో 2,560



మంది విద్యార్థులు ఉంటారని... 2.70 లక్షల మంది విద్యార్థులకు ఈ పాఠశాలల్లో చదువుకునే అవకాశం లభిస్తుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుందని వివరించారు. అలాగే రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చిందని... వాటి చెల్లింపు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారిన నేపథ్యంలో వాటి రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, పోరిక బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# డీసెంబర్ 2027 నాటికి ఎస్.ఎల్.బి.సి పూర్తి

అదే విదంగా హైలెవల్ కెనాల్ నుండి లో లెవల్ కేనాల్ పనులు పూర్తి చేయడంతో పాటు ఎస్.ఎల్.బి.సి ప్రారంభం అయితే లోలెవల్ కెనాల్ పంప్ హౌజ్ ల ద్వారా సరఫరా చేస్తున్న నీటి వినియోగానికి గాను నెల వారిగా చెల్లిస్తున్న కోటి రెండు లక్షల విద్యుత్ భారం నుండి బయట పడగలమని ఆయన తెలిపారు. మంగళవారం రోజున హైదరాబాద్ ఎర్రమంజిల్ కాలనీ లోని నీటిపారుదల శాఖా ప్రధాన కార్యాలయం జలసౌధ లో నల్లగొండ, భోనగిరి లోకసభ నియోజకవర్గాలలో ప్రాజెక్టుల పురోగతి పై ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజాప్రతినిధులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,రోడ్లు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్,శాసనసభ్యులు బాలు నాయక్,వేముల విరేశం,కుంభం అనిల్ రెడ్డి,కుందూరు జయవీర్ రెడ్డి,బత్తుల లక్ష్మారెడ్డి,మందుల సామ్యేల్,నీటిపారుదల శాఖా సలహాదారులు అదిత్యా దాస్ నాధ్,లెఫ్టినెంట్ జెనరల్ హార్పల్ సింగ్,ప్రత్యేక అధికారి పరిక్షిత్ మేహ్రా,ఆర్%డ%ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు,నల్లగొండ, భోనగిరి యాదాద్రి, సూర్యపేట జిల్లాల కలెక్టర్లు ఇల త్రిపాఠి, మంత్రిప్రగడ హనుమంత రావు,తేజస్ నందాలాల్ పవర్ లతో పాటు ఇ.ఎన్.సి లు అంజద్ హుస్సేన్, శ్రీనివాస్, రమేష్ బాబు సి.ఇ అజయ్ కుమార్ ఇతర నీటిపారుదల శాఖా ఇంజినీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. అందులో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఎస్.ఎల్.బి.సి ని డిసెంబర్,2027 నాటికి పూర్తి చేసే లక్ష్యంగా పెట్టుకుని రూట్ మ్యాప్ రూపొందించినట్లు ఆయన తెలిపారు. మెల్ బోర్న్ హెలికాప్టర్ సర్వే నిర్వహించి ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. ఎస్.ఎల్.బి.సి పునరుద్ధరణ అంశంపై నీటిపారుదల శాఖా ఇంజినీర్లు రూపొందించిన నివేదికను ఈ నెల 15న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో చర్చించి మంత్రివర్గ ఆమోదంతో పనులు మొదలు పెడతామని ఆయన స్పష్టం చేశారు. ఆందుకు సంబంధించిన టన్నెల్-1,పెండ్లిపాకల రిజర్వాయర్,టన్నెల్-2 ను పూర్తి చేసుకుని 25 కిలో మీటర్ల మెయిన్ కెనాల్ ద్వారా హైలెవల్ కేనాల్ లో కలిపి సాగునీటిని అందిస్తామన్నారు. అందుకు సంబంధించిన ముసాయిదా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. యస్.ఎల్.బి.సి పూర్తి అయితే హైలెవల్ కేనాల్ ద్వారా 2 .20 వేలు,ఉదయసముద్రం ద్వారా లక్ష ఎకరాలకు, లో లెవల్ కేనాల్ ద్వారా 80,000 వేల ఏకరాలకు సాగు నీరు మారుమూల గ్రామాలకు సురక్షిత త్రాగునీరు అందిస్తామని ఆయన పునరుద్ఘాటించారు. అదే విదంగా డిండి ఎత్తిపోతల పథకం పూర్తి చేయడం ద్వారా 8 రిజర్వాయర్ల నుండి 3.61 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంగా పనులు సాగుతున్నాయన్నారు. సింగరాజ్ పల్లి రిజర్వాయర్ ద్వారా 13,000 వేల ఎకరాలకు,ఎర్రబెల్లి-గోకారం ద్వారా 6,000 వేల ఎకరాలకు,ఇర్విన్ ద్వారా 10,000 వేల ఏకరాలకు, గొట్టెముక్కాల ద్వారా 28,000 వేల ఏకరాలకు,చింతపల్లి ద్వారా 15,000 వేల ఎకరాలకు,కృష్ణరాంపల్లి ద్వారా లక్ష ఏకరాలకు,శివన్నగూడెం ద్వారా 1,55,000 ఎకరాలకు అందించేందుకు గాను పనులు వేగవంతం చేస్తున్నామని ఆయన చెప్పారు. ఇప్పటికే డిండి ప్రాజెక్టుకింద 30,000 వేల ఏకరాలు ,ఉలపర కింద 4,000 ఎకరాలకు నీరు అందుతోందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో బాగంగా నిర్మించిన ఎదుళ్ల రిజర్వాయర్ నుండి దుందుభి వాగు వరకు నీటిని రప్పించేందుకు ఐదు ప్యాకేజ్ లుగా విభజన చేసి పనులు ప్రారంభించినట్లు ఆయాన చెప్పారు. అయితే అటవీశాఖ అనుమతులు ఇతరత్రా కారణంగా నిలిచిపోయిన చింతపల్లి,ఇర్విన్ రిజర్వాయర్ల పూర్తిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదే విదంగా హెడ్ రిచ్ నుండి కాలువల నిర్మణాలకు గాను త్వరితగతిన సర్వే పూర్తి చేసి టెండర్ల ప్రక్రియ ప్రారంబించాలని అధికారులకు ఆయన సూచించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మీదట నీటి లభ్యతను ఆధారం చేసుకుని కొత్తగా 11 ఎత్తిపోతల పథకాలు నిర్మణాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఒక్క మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోనే ఐదింటికి అనుమతులు మంజూరు చేయగా మిగిలిన చోట్ల మరో ఐదింటికి అనుమతించామన్నారు. ఈ ఎత్తిపోతల పథకాలు అన్నింటినీ పూర్తిచేస్తే 15,000 వేల ఎకరాలు స్థిరీకరణ తో పాటు కొత్తగా 14,506 ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని సమృద్ధిగా అందించగలమన్నారు. ఎస్.ఎల్.బి.సి ప్రాజెక్టుకు అనుబంధంగా నిర్మించిన ఉదయసముద్రం పనులు ఇప్పటికే 70%పూర్తి కాగా మిగిలిన పనుల పూర్తిపై ప్రత్యేక దృష్టి సారించమన్నారు.ఉదయ సముద్రం పరిధిలోని బ్రాహ్మణవెళ్ళేంల రిజర్వవాయర్ పూర్తి అయిందని కెనాల్ నెట్ వర్క్ పనులు పురోగతిలో ఉన్నాయాన్నారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న పిల్లాయిపల్లి,ధర్మారెడ్డి పల్లి,బునాదిగాని కాలువల పూర్తికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.పిల్లాయి పల్లి కాలువ ద్వారా 22,500 ఏకరాలకు సాగునీరు అందుతుందని అందులో 16,525 ఎకరాల స్థిరీకరణతో పాటు 5,975 ఏకారల కొత్త ఆయకట్టు సేద్యంలోకి వస్తుందన్నారు. ధర్మారెడ్డి పల్లి కాలువ పూర్తి అయితే 12,661 ఎకరాలను సేద్యం లోకి తీసుక రావడంతో పాటు 5,126 ఎకరాలు స్థిరీకరణ జరుగుతుందన్నారు. అదే విదంగా బునాదిగాని కాలువ పూర్తి అయితే 6,000 ఎకరాలను స్థిరీకరించడంతో పాటు 14,575 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగు నీరు అందుతుందని ఆయన తెలిపారు. బస్వాపూర్ రిజర్వాయర్ పనులు 93%పూర్తి అయ్యాయని మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయాన్నారు. ఇది పూర్తి అయితే 23,000 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. అదే విదంగా గందమల్ల రిజర్వాయర్ పరిధిలోని రావెల్ కోల్ లింక్ కెనాల్,ప్యాకేజ్ 16,తురకపల్లి కేనాల్,యం.తురకపల్లి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## నేపాల్‌లో ముదరిన రాజకీయ సంక్షోభం

అధ్యక్షుడు రామచంద్ర పాడెల్ తో సహా పలువురు అగ్రశ్రేణి రాజకీయనాయకుల నివాసాలపై నిరసనకారులు దాడి చేయడంతో పాటు-, పార్లమెంటును ధ్వంసం చేయడంతో ప్రధాని ఓలి రాజీనామా చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. సోషల్ మీడియాపై నిషేధం, ప్రభుత్వం పై అవినీతి ఆరోపణల నేపథ్యంలో ప్రజల ఆగ్రహానికి విద్యార్థుల నిరసనలు అద్దం పడుతున్నాయి. భద్రతా దళాలు, పోలీసులను మోహరించినా, కర్ఫ్యూ విధించినా, ప్రజాగ్రహం ముందు పనిచేయలేదు. ప్రజలు కీలకప్రాంతాలలో గుమికూడి నిరసనలు తెలిపారు. సోషల్ మీడియాలపై నిషేధాన్ని ఎత్తివేసినట్లు- ప్రకటించినా అల్లర్లు ఆగలేదు. సోమవారం నిరసనకారులపై పోలీసు కాల్పుల్లో 19 మంది చనిపోవడంతో ప్రధాని రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, వేలాది మందిగా ఆయన కార్యాలయంలోకి దూసుకు వచ్చిన కొద్ది సేపటికి ఓలి రాజీనామా చేసినట్లు- అధికారులు ప్రకటించారు. నేపాల్ లో అసాధారణ పరిస్థితులు నెలకొన్ననేపథ్యంలో తాను రాజీనామా చేస్తున్నట్లు- అధ్యక్షుడికి పంపిన లేఖలో ఓలి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ బద్ధమైన,రాజకీయ పరిష్కారం సాధించేలా మార్గం సుగమం చేసేందుకే తాను పదవినుంచి తప్పుకుంటు-న్నట్లు- ఆయన తెలిపారు.భద్రతా పరిస్థితుల దృష్ట్యా ఖాట్మండూ లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అన్ని విమానసేవలను నిలిపివేశారు. ఓలి రాజీనామాకు కొన్నిగంటలముందు నిరసనకారులు బాల్కోట్ లోని ఓ నాయకుడి ప్రైవేటు- ఇంటికి నిప్పు పెట్టారు. మాజీ ప్రధాని పుష్పకుమార్ దహల్, కమ్యునికేషన్ శాఖ మంత్రి పృధ్వీ సుబ్బ గురుంగ్, మాజీ హోం మంత్రి రమేష్ లేఖక్ తో సహా పలువురి ఇళ్లపైన కూడా దాడి చేశారు. ఖట్మండులోని కలంకి, కాలిమతి, తహచల్, బనేశ్వర్ , లలిత్పూర్ జిల్లాలోని చ్యసల్, చాపగౌ, థెగో వంటి ప్రాంతాల లోనూ భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఖట్మండు లోని బుదానీలకంఠ లో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్ బా ఇంటిపైనా దాడిచేసి, ధ్వంసం చేశారు. కొంత కాలంగా ప్రభుత్వంలో అవినీతికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న జనరల్ జెడ్ గ్రూప్ ఈ మధ్య సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో తన దాడిని పెంచింది. దీంతో ఆగ్రహించిన ప్రభుత్వ పెద్దలు వాటిని నిషేధించడంతో ప్రజాగ్రహం వెల్లువెత్తింది. ప్రధాని రాజీనామా చేసిన నేపథ్యంలో నిరసనలు విరమించి చర్చలకు రావాలని, నేపాల్ సైన్యం, ఇతర భద్రతా ఏజెన్సీల చీఫ్ లు విజ్ఞప్తి చేశారు. ప్రధాని ఓలి, నేపాల్ అధ్యక్షుడు కూడా రాజీనామా చేయడంతో ఆందోళన కారులు ఆస్తులు, ప్రాణ నష్టం కలిగించవద్దని, తమ నిరనలు విరమించి, కాస్త సంయమనం పాటించాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించు కుందామని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటనలపై నేపాల్ ఆర్మీ చీఫ్ అశోక్ రాజ్ సిగ్దేల్, నేపాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏక్ నారాయణ్ ఆర్యల్, హోం కార్యదర్శి గోకర్ణ దవాడి, సాయుధ పోలీసు దళం చీఫ్ రాజి ఆర్యల్, ఇన్ స్పెక్టర్ జనరల్ చంద్ర కుబేర్ ఖాపుంగ్, జాతీయ భద్రతా విభాగం చీఫ్ హుత్రాజ్ థాపా ఉన్నారు.

# అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి గారికి అభినందనలు తెలిపిన టి.జి.ఓ సంఘం

**- ప్రతి రెండు సంవత్సరాల బదిలీ విధానాన్ని కొనసాగించాలి**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**
ఆబ్కారీశాఖలో గత కొంత కాలంగా అపరిష్కృతంగా ఉన్న బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో ఆర్థిక శాఖ విధించిన అడ్డంకులను మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకొని ఉప ముఖ్యమంత్రి కి లేఖ రాసి ఆర్థికశాఖ ద్వారా ఏర్పడ్డ అడ్డంకులు తొలిగించి మా శాఖలోని వేలాది మంది ఉద్యోగులకు బదిలీల ఆటంకాన్ని తొలిగించాలని కోరడం జరిగింది. అలాగే పదోన్నతుల ప్రక్రియలో ఉన్న అడ్డంకులను తొలగడానికి అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మాట్లాడి చివరకు ముఖ్యమంత్రి ద్వారా ఫైల్ క్లియర్ చేయించినందుకు ప్రత్యేకంగా అభినందనలు కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ మంగళవారం రోజున రవీంద్రభారతిలో గౌరవ అబ్కారీ మంత్రి జూపల్లి కృష్ణారావు ని, సచివాలయంలో అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వి ఐఏఎస్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఓ నాయకులు టి.లక్ష్మణ్ గౌడ్, రామారావు మరియు ఆబ్కారీశాఖ ఉగ్యోగులు మధుబాబు, సుర.కృష్ణ, శ్రావణ్, సంపత్ కుమార్, బాలకృష్ణ, కమలాకర్ రెడ్డి, జనార్ధన్, విష్ణు, సైదులు, లలిత, సునీత తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలంగాణకు ఆహార ధాన్యాల సేకరణ సంస్కరణలపై హైదరాబాద్‌లో జరిగిన ఏడో రాష్ట్రస్థాయి వర్క్‌షాప్

**హైదరాబాద్ వెలుతురు 9 సెప్టెంబర్, 2025:**
ఆహార ధాన్యాల సేకరణ వ్యవస్థలో సామర్థ్యం, పారదర్శకత, డిజిటల్ ఏకీకరణను పెంపొందించే దిశగా కొనసాగుతున్న జాతీయ కార్యక్రమంలో భాగంగా.. కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ విభాగం (డీఎఫ్‌పీడీ) తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు కలిపి ఏడో రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌ను ఈ రోజు (సెప్టెంబర్ 9) హైదరాబాద్‌లో నిర్వహించింది. ఈ వర్క్‌షాపును ఆహార, ప్రజా పంపిణీ విభాగం కార్యదర్శి, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వ ఆహారం, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల ముఖ్య కార్యదర్శి, డీఎఫ్‌పీడీ సంయుక్త కార్యదర్శి, కర్ణాటక ప్రభుత్వ ఆహారం, పౌర సరఫరాలు, తూనికలు, కొలతల విభాగ కార్యదర్శి, ఎఫ్‌సీఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (దక్షిణ) తో పాటుగా డీఎఫ్‌పీడీ, భారత ఆహార సంస్థ, తెలంగాణ, కర్ణాటక పౌర సరఫరాల కార్పొరేషన్లకు చెందిన ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆహార ధాన్యాల సేకరణ, పంపిణీ వ్యవస్థలో అధిక సామర్థ్యం, పారదర్శకత సాధించడానికి వివిధ విభాగాలు, సంబంధిత అధికారుల మధ్య సహకారాన్ని మెరుగుపరిచేందుకు ఈ పోర్టళ్లను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ వర్క్‌షాపు లక్ష్యమని డీఎఫ్‌పీడీ కార్యదర్శి తెలియజేశారు. ప్రధానంగా... లోటు ఉన్న జిల్లాల్లో నిల్వ, మిల్లింగ్ సామర్థ్యాలను పెంచాల్సిన అవసరాన్ని వివరించారు. సమగ్రమైన క్షేత్ర స్థాయి తనిఖీల ఆధారంగా సబ్సిడీ ఆహార ధాన్యాలను పొందేందుకు అనర్హులైన కార్డుదారులను తొలగించి, అవసరమైతే అర్హత కలిగిన కొత్త లబ్ధిదారులను చేర్చాలని రాష్ట్రం అభ్యర్థించింది.రాష్ట్రంలో చేపడుతున్న సేకరణ కార్యకలాపాలు, వినియోగదారులకు నాణ్యమైన బియ్యం రకాలను సరఫరా చేయడం, వ్యవస్థలో అక్రమాలను నిరోధించడం గురించి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి




వివరించారు. అలాగే.. కేంద్రం, తెలంగాణ ప్రభుత్వాల ఉమ్మడి లక్ష్యాల మధ్య సమన్వయం ఉండేలా రాష్ట్రం నుంచి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆహార ధాన్యాల సేకరణకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రాల వారీగా వర్క్‌షాపుల్ని నిర్వహిస్తున్న భారత ప్రభుత్వానికి తెలంగాణ ఆహారం, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల విభాగం ముఖ్య కార్యదర్శి కృతజ్ఞతలు తెలిపారు. సేకరణ ప్రక్రియను మెరుగుపరచడానికి, సేకరిస్తున్న ధాన్యం నాణ్యతను మెరుగుపరచడానికి పౌరసరఫరాల కార్పొరేషన్ అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను ఆయన వివరించారు. అలాగే, తెలంగాణలో ఉత్పత్తి అయిన నాణ్యమైన బియ్యానికి దేశంలోని అనేక రాష్ట్రాల నుంచి మాత్రమే కాకుండా.. విదేశాల నుంచి డిమాండు ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ (టీజీఎస్సీఎస్సీఎల్), తెలంగాణ రాష్ట సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్), కర్ణాటక ఆహార, పౌర సరఫరాల కార్పొరేషన్ (కేఎఫ్‌సీఎస్‌సీ) తదితర సేకరణ సంస్థల్లో రాష్ట్ర, జిల్లా స్థాయుల్లో పనిచేస్తున్న 200 మంది అధికారులు పాల్గొన్నారు. సామర్థ్య నిర్మాణం, విజ్ఞాన వినిమయం, సేకరణ విధానాలు, డిజిటల్ సంస్కరణలపై అవగాహన పెంపొందించడంపై ఈ వర్క్‌షాపు దృష్టి సారించింది. ఆహార ధాన్యాల సేకరణలో 18 ప్రధాన రాష్ట్రాలకు సేకరణ సంస్కరణలపై ఆహారం, ప్రజా పంపిణీ విభాగం నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి వర్క్‌షాపుల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అవగాహన పెంపొందించడం, కీలకమైన విధానాల అమలును మెరుగుపరచడంతో సహా ప్రొక్యూర్మెంట్ సెంటర్స్ సెల్ఫ్ అసెస్మెంట్ పోర్టల్ (పీసీఎస్ఏపీ), మిల్లింగ్ చేయని ధాన్యానికి జాయింట్ ఫిజికల్ వెరిఫికేషన్ (జేపీవీ), సెంట్రల్ ఫుడ్ గ్రెయిన్స్ ప్రొక్యూర్మెంట్ పోర్టల్ (సీఎఫ్‌పీపీ), సెంట్రల్ ఫుడ్ గ్రెయిన్స్ స్టోరేజి పోర్టల్ (సీఎఫ్ఎస్‌పీ), సేకరణ, నిల్వ విధానాలకు రూట్ ఆప్టిమైజేషన్, స్కాన్ మాడ్యూల్ వంటి డిజిటల్ వేదికలను స్వీకరించేలా చేయడమే దీని లక్ష్యం. మొదటి వర్క్ షాపును 07.08.2025న తమిళనాడులోని చెన్నైలో, రెండో వర్క్‌షాపును 13.08.2025 ఛత్తీస్‌గడ్‌లోని రాయపూర్‌లో నిర్వహించారు. పంజాబ్ కోసం ఛండీగడ్‌లో 18.08.2025న మూడో వర్క్‌షాపును, అదే నగరంలో 19.08.2025న హర్యానా, జమ్మూకాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు నాలుగో వర్కుషాపును నిర్వహించారు. ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు లక్నోలో 22.08.2025న అయిదో వర్క్‌షాపును, మధ్యప్రదేశ్‌లోని భోపాల్లో ఆరో వర్క్‌షాపును నిర్వహించారు.

# 'నారీ శక్తి' బిజెపి లో నినాదం మాత్రమే, రక్షణ మాత్రం శూన్యం..

**- రేఖ బోయలపల్లి తెలంగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**



ఉత్తరాప్రదేశ్ కాస్గంజ్‌లో బీజేపీ ఎంపీ ముఖేశ్ రాజ్‌పూత్ గారి చెల్లిపై జరిగిన దారుణ దాడి ఒక్క మహిళపై దాడి కాదు .. బీజేపీ పాలనలో మహిళల భద్రత ఎలా పాడైందో చెప్పే భయానక సత్యం. కేవలం నాలుగు సెకన్లలో ఐదు దెబ్బలు కర్రలతో కొట్టి, వెంట్రుకలు పట్టుకుని ఈడ్చి, ఇనుపరాడ్‌లు, కత్తులతో దాడి చేశారు. ఓ ఎంపీ చెల్లినే ఇలా రక్షించలేని యోగి పాలనలో సాధారణ మహిళల పరిస్థితి ఏంటో ప్రజలు ఆలోచించాలి!
ఇది ఒక కుటుంబ సమస్య మాత్రమే కాదు. సమాజానికే మచ్చ. బీజేపీ మహిళా భద్రతపై చేసే నినాదాలు అసత్యమని బహిర్గతం. యోగి మరియు మోడీ పాలనలో చట్టవ్యవస్థ కూలిపోయింది, మహిళలు భయంతో వణికే పరిస్థితి ఏర్పడింది.
ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ తరపున బీజేపీ మరోసారి హెచ్చరిస్తున్నాం
మహిళలపై దాడులు జరిగితే మేము ఎప్పటికీ మౌనం వహించము.
నిందితులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి.
బీజేపీ ద్వంద్వ వైఖరిని బహిర్గతం చేస్తాం .వేదికలపై "నారీ శక్తి" అని నినదిస్తూ, వాస్తవంలో మహిళలకు కనీస రక్షణ ఇవ్వడంలో విఫలమవుతున్నారు. కాబట్టి భారత మహిళలతో మహిళా కాంగ్రెస్ భుజం కలుపుతుంది. మహిళలకు గౌరవం, రక్షణ, న్యాయం కావాలి,ఖాళీ నినాదాలు కాదు. మహిళలందరూ ఒకటై నిలబడాలి బీజేపీ వైఫల్యాన్ని ఎదిరించి, మహిళా రక్షణకు ఆదర్శంగా నిలిచే రేపటి భారత దేశాన్ని మనం సాధించాలి.

# 'యాత్రాదానం'

**- ప్రత్యేకమైన, ఆనందదాయకమైన రోజుల్లో యాత్రలను దానం చేసే సదుపాయం**

**- యాత్రాదానం పోస్టర్ ని ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**
సామాజిక బాధ్యతలో భాగంగా 'యాత్రాదానం' అనే వినూత్న కార్యక్రమానికి టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం చుట్టింది. వ్యక్తుల పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు, ఇతర శుభకార్యాలు, తదితర ప్రత్యేకమైన, ఆనందదాయకమైన రోజుల్లో అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. తాము జరుపుకునే శుభదినాన తగిన మొత్తాన్ని సంస్థకు విరాళంగా అందజేయడం ద్వారా వారికి టీజీఎస్ఆర్టీసీ బస్సు సదుపాయం కల్పిస్తుంది. హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంగళవారం యాత్రాదానం కార్యక్రమ పోస్టర్ ను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తో పాటు ఈడీలు మునిశేఖర్, రాజశేఖర్, ఖుర్షోషా ఖాన్, వెంకన్న, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప, హెచ్ఓడీలు శ్రీధర్, శ్రీదేవి, ఉషాదేవి, ప్రభులత, కవిత, తదితరులు పాల్గొన్నారు. యాత్రదానం కార్యక్రమ నిర్వహణ కోసం పేరుతో ప్రత్యేక నిధిని సంస్థ ఏర్పాటు చేసింది. వ్యక్తులతో పాటు ప్రజా ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్ఆర్ఐలు, అసోసియేషన్స్, ఎన్జీవోలు స్పాన్సర్ చేసి.. అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు తీసుకెళ్లొచ్చు. సంతోషకరమైన రోజుల్లో ఈ కార్యక్రమం ద్వారా ఇతరుల్లోనూ ఆనందం కలిగించవచ్చు. ఈ యాత్రాదాన కార్యక్రమాన్ని వ్యక్తులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కూడా వినియోగించుకోచ్చు. యాత్రాదాన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక స్థలాలను కవర్ చేస్తే ప్రత్యేక టూర్ ప్యాకేజీలను సంస్థ రూపొందించింది. దాతలు చెల్లించే విరాళం మేరకు కిలోమీటర్ల ఆధారంగా ఏసీ, సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్ ప్రెస్ బస్సులను విహారయాత్రలకు సంస్థ ఏర్పాటు చేస్తుంది. టూర్ ప్రారంభానికి వారం రోజుల ముందు బస్సులను బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. స్థానిక ఆర్టీసీ డిపో అధికారులను సంప్రదించి యాత్రాదానం కింద బస్సులను బుకింగ్ చేసుకోవచ్చు. ఆర్టీసీ హెల్ప్ లైన్ నంబర్లు 040 69440000 / 040 23450033 కాల్ చేసి సమాచారం ఇస్తే సంబధిత ఆర్టీసీ అధికారులు ఫోన్ చేసి యాత్రాదాన టూర్ ప్యాకేజీల వివరాలను తెలియజేస్తారు. యాత్రాదాన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సామాజిక సేవలో భాగంగా వినూత్న ఆలోచనతో యాత్రాదానం కార్యక్రమాన్ని అమల్లోకి తీసుకువస్తున్న టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలని చాలా మందికి ఉంటుందని, అలాంటి వారికి యాత్రాదానం కార్యక్రమం ఒక వరమని అన్నారు. కార్పొరేట్ సంస్థలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా టీజీఎస్ఆర్టీసీ యాత్రానిధికి విరాళాలు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. వ్యక్తులు కూడా తమ ప్రత్యేకమైన, ఆనందదాయమైన రోజుల్లో అనాథలు, నిరాశ్రయులైన వృద్దులు, దివ్యాంగులకు యాత్రలను దానం చేసి తమ ఉదారతను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం క్షేత్రస్థాయిలో విజయవంతం చేయడంలో ఆర్టీసీ సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సేవలను అందించడంతో పాటు సామాజిక బాధ్యత గల సంస్థగా ముందుకు వచ్చి యాత్రాదానం అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. భారతదేశంలోనే మొదటిసారిగా ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమం.. మంగళవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వస్తోందని ఆయన వెల్లడించారు. "ఇది సామాజిక సేవ మాత్రమే కాదు. సాంస్కృతిక విలువల పరిరక్షణతో పాటు సమాజానికి ఇచ్చే మానవత్వపు బహుమతి. అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, నిరుపేద విద్యార్థులను విహారయాత్రలకు తీసుకెళ్లడం ద్వారా వారికి జీవితంలో మరపురాని అనుభూతి కలుగుతుంది. ఇది ఆధ్యాత్మిక ఆనందంతో పాటు సాంస్కృతిక అవగాహనను కలిగిస్తుంది. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని కోరుతున్నాం. ముఖ్యంగా సమాజహితానికి ప్రజా ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్‌జీవోలు యాత్రాదానాన్ని వినియోగించుకోవాలి." అని సజ్జనర్ కోరారు.

## యాత్రాదానం నిధికి మంత్రి పొన్నం ప్రభాకర్, సజ్జనర్ చెరో లక్ష విరాళం



యాత్రాదానం నిధికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనర్ చెరో లక్ష విరాళంగా ప్రకటించారు. ఈ విరాళానికి సంబందించిన చెక్ లను ఆర్టీసీ ఉన్నతాధికారులకు వారు అందజేశారు. మంత్రి విరాళాన్ని అనాథలు, నిరాశ్రయులైన వృద్దులకు, నిరుపేద విద్యార్థుల విహారయాత్రలకు వినియోగించనుండగా.. ఆర్టీసీ ఎండీ సజ్జనర్ విరాళాన్ని అక్షయ విద్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు తాడ్ బండ్ లోని సైన్స్ సెంటర్ లో సైన్స్ ప్రయోగాలు వీక్షించేందుకు వెళ్లేందుకు రవాణా సదుపాయం కోసం ఉపయోగిస్తారు.

# జర్నలిస్టులను తిట్టిన బెదిరించిన 50,000 వేల జరిమానా మరియు ఐదేళ్లు కఠిన కారాగార శిక్ష

**- అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ...**



**న్యూఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 09:**
దేశంలోని వర్కింగ్ జర్నలిస్టులు. పాత్రికేయులను బెదిరించిన. తిట్టిన లేదా కొట్టిన. 50, వేల జరిమానా మరియు ఐదేళ్ల కఠిన కారాగార శిక్షకు వారు అర్హులవుతారని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది .. ఈ మేరకు గురువారం ఓ కేసు విచారణ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ తీర్పుతో పలువురు జర్నలిస్టులు. తమ వృత్తిపరంగా ఎలాంటి భయాందోళనకు గురికా కుండా నిర్భయంగా ప్రజలకు వాస్తవ సమాచారం అందించే అవకాశం ఉంటుందని పలు జర్నలిస్టు సంఘాల నేతలు. సీనియర్ జర్నలిస్టులు ఈతీర్పును ఆహ్వానించారు .. అలాగే రాజకీయ నాయకుల నుండి ఒక్కింత రక్షణగా సుప్రీంకోర్టు వారి ఈతీర్పు. ఉంటుందని సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు ...

# వారం రోజుల్లో హెల్త్ కార్డ్ నిబంధనలు రూపొందించి ఉత్తర్వులు ఇస్తాము

**- టీజీఈ జేఏసీ తో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**
హెల్త్ కార్డులు నిబంధనలు రూపొందించి ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని నేడు టీజీఈ జేఏసీ పక్షాన చీఫ్ సెక్రటరీ గారిని కలసి కోరడం జరిగింది చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు మాట్లాడుతూ రాబోయే వారం రోజుల్లో నిబంధనలు రూపొందించి హెల్త్ కార్డ్ ఉత్తర్వులు ఇస్తామని టీజీఈ జేఏసీ నాయకత్వంతో తెలిపారు హెల్త్ కార్డులు నిబంధనలు ఉద్యోగులకు లాభదాయకంగా ఉంటాయని అలాగే ఎకడ బ్రేక్ కావడం ఉండకుండా ఇవ్వడానికి పరిశీలిస్తున్నామని తెలిపారు ఈ విషయంలో నిన్నటి రోజు అధికారులతో సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు




# కెటిఆర్‌కు హైకోర్టులో ఊరట

**- నల్లగొండలో నమోదైన కేసుల కొట్టివేత**

**హైదరాబాద్,సెప్టెంబర్9( వెలుతురు):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు తెలంగాణ హై కోర్టులో ఊరట లభించింది. నల్గొండలో వేర్వేరు పోలీస్ స్టేషన్‌లలో నమోదైన మూడు కేసులను కొట్టివేసింది హైకోర్టు. గతేడాది జరిగిన పదోతరగతి పరీక్ష ప్రశ్నాపత్రాల లీక్‌పై కేటీఆర్ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదుల మేరకు మూడు పోలీస్ స్టేషన్‌లలో కేటీఆర్‌పై వేర్వేరుగా కేసులు నమోదు చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేటీఆర్ తమ పేర్లను ఎలా చెబుతారని కాంగ్రెస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకు కేటీఆర్‌పై కేసులను నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఈ కేసులను కొట్టివేయాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు కేటీఆర్.

# సంపాదకీయం..

# స్థానిక సమరంపై మీనమేషాలు !




రెండు తెలుగు రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికలు జరగాల్సి ఉంది. తెలంగాణలో మాత్రం ఈ నెలాఖరులోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. బిసి రిజర్వేషన్ల పంచాయితీ తేలకపోవడంతో ప్రభుత్వం వెనకాముందూ ఊగిసలాడుతోంది. ఎపిలో మాత్రం ఇంకా ఎలాంటి అడుగు పడడం లేదు. ఇటీవల పులివెందుల,ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నిక మాత్రం పెద్ద ఎత్తున జరిపించారు. నిజానికి గ్రామాలను బలోపేతం చేయాలంటే సర్పంచ్‌లే కీలకం. కానీ గ్రామాలను బలోపేం చేసే విశగా ప్రభుత్వాల కార్యాచరణుండడం లేదు. గ్రామాలను తమ గుప్పిట్లో పెట్టుకుని రాజధాని నుంచి పాలిస్తున్నారు. గ్రామాలు ఆర్థికంగా బలోపేతం కాకుండా ప్రభుత్వాల మీద ఆధారపడాల్సి వస్తోంది. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తున్నది. సిఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెల్లగా అడుగులు వేస్తున్నా.. అనేక జటిల సమస్యలకు పరిష్కారం చూపేదిశగా పాలన సాగాల్సి ఉంది. అనేక గ్రామీణ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇదే సమయంలో విపక్ష బిఆర్ఎస్ కేవలం విమర్శక పాత్రకే పరిమితం అయ్యింది. తమ పదేళ్ల పాలన వైఫల్యాలపై సమాధానం ఇవ్వడం లేదు. కాళేశ్వరం, ఇ కార్ రేసింగ్, ఫోన్ ట్యాపింగ్ కావచ్చు..అప్పులు కావచ్చు.. వ్యవస్థలను భ్రష్టు పట్టంచడం కావచ్చు.. ధరణిపేరుతో దోపిడీ కావచ్చు...భూములను చెరపట్టడం కావచ్చు..ఇలా చెప్పుకుంటూ పోతే అనేకానేక సమస్యలపై నిత్యం వస్తున్న విమర్శలను పట్టించుకోకుండా అతితెలివితో ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ మరో ఎన్నికల సమరానికి తెరలేవనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరుగనున్నాయి. సర్పంచ్, మండలాలు, జడ్పీల ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఈ ఎన్నికలు కూడా అధికార కాంగ్రెస్‌కు, విపక్ష బిజెపి, బిఆర్ఎస్‌లకు కీలకం కానున్నాయి. కిందిస్థాయిలో పట్టు సాధించాలంటే ఈ ఎన్నికల్లో విజయం సాధించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పాలనాతీరులో మార్పు రావాల్సి ఉంది. మూస పాలనకు, తాయిలాలకు దూరంగా ఉండాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు ఉండాలి. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తోన్న ప్రభుత్వం..ఉన్న రేషన్ కార్డుల్లో నకిలీవెన్ని అన్న గుర్తింపు చేయడం లేదు. రేషన్ కార్డుల ఏరివేత తరవాతనే కొత్త రేషన్ కార్డులు చేపడితే బాగుండేది. అలాగే బియ్యం ధరలు మండిపోతున్న వేళ..కిలో రూపాయి బియ్యం పథకాన్ని సమీక్షించాలి. రూపాయికి కొత్తిమీర కూడా రాని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాలన్ని కొనసాగించడం సరికాదు. ఇకపోతే గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల రచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలకు వలసలు తగ్గుతాయి. పట్టణాలపై భారం పడదు. గ్రామాల్లో విద్య,వైద్యం, సాగు,తాగునీ టి సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించాలి. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు,సర్పంచ్‌లు కూడా బాధ్యతా రహితంగా వ్యవహరించడంవల్ల ఇంతకాలం గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగలేదు. కేంద్రం నేరుగా నిధులు ఇస్తోంది. అయినా వాటిని పక్కదారి పట్టించారు. వివిధ పథకాలతో సర్పంచ్‌లకు బాధ్యత లేకుండా చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకుని, స్థానిక సంస్థలకు రాజీవ్ హయాంలో ఇచ్చి సవరణల ప్రకారం అధికారాలను బదిలీ చేయాలి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేయడం సరికాదు. ఎపిలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామా సర్పంచ్ వ్యవస్థను గత జగన్ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది. సర్పంచ్‌లకు బాధ్యతలు లేకుండా చేయడం సరికాదు. ఎపిలో ఆర్బీకెలతో పెత్తనం సాగించారు. ఎన్నికైన సర్పంచ్‌ల ను దమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించ కుండా..వారిని పనిచేయనీయకుండా పెత్తనం చెలాయిం చడంతో గ్రామాలు సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. ప్రతి పనికీ సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. అలాగే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పారిశుధ్య కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్దకు సంబంధించి నదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ద తక్కువనే చెప్పాలి. చెత్తను వీదుల్లో పడేయడం, కాలువల్లో పడేయడం ద్వారా గ్రామాల్లో పారిశుధ్యంపై బాధ్యత లేకుండా పోయింది. చెత్త ఎత్తేయడం అధికారుల పని అన్న భావనలో ప్రజలు ఉన్నారు. పారిశుద్ధ్యం, పచ్చదనం, పర్యావరణపై గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగాలి. చైతన్యం చేయాలి. గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, గ్రామాల శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నారు. అయినా మార్పులు కానరావడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను, పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు.

# ఏజెన్సీ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు

**- అప్రమత్తంగా ఉండాలని వైద్యులహెచ్చరిక**




**ఏలూరు,సెప్టెంబర్9( వెలుతురు):**

వానాకాలంలో సీజనల్ వ్యాధులు చెలరేగితే ప్రజలకు కష్టాలు మరింతగా పెరుగుతాయి. యేటా వానా కాలంలో వ్యాధుల ముప్పు పెరిగి పేదల జీవితాలు దుర్భరమవుతున్నాయి. మలేరియా, డెంగ్యూ, చికున్‌గు న్యా, మెదడువాపు, ఫైలేరియా, అతిసారం, టైఫాయిడ్, తదితర సీజనల్ వ్యాధులు గ్రామీణులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశమున్నందున పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటిసంబదిత, కీటక సంబందిత వ్యాధులు ప్రబలుతున్నందున్న జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న సామాజిక, బౌగోళిక వైరుధ్యాల కారణంగా యేటా వానాకాలంలో అంటు వ్యాధులతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు కూడా ప్రబలడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించామని చెబుతున్నా జిల్లాలోని మారుమూల గ్రామాల్లో రహదారులు సరిగ్గా లేని కారణంగా సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి శాంపిల్స్‌ను సేకరించే పరిస్థితులు అంతంత మాత్రమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో చాలా మంది జ్వరాల బారిన పడిన రోగులు అందుబాలులో ఉండే ఆర్ఎంపీలు, సాంప్రదాయ నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారని చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఏజెన్సీలో మలేరియా వంటివ్యాధుల నియంత్రణ కోసం ఆదివాసీ గ్రామాల్లో దోమ తెరలను పంపిణీ చేశారు. మారుమూల అటవీ గ్రామాల్లో ప్రతి సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉత్పన్న మవుతోంది. ఇప్పటికీ జిల్లాలో ఉన్న ప్రాథమిక, ఉప కేంద్రాల్లో సిబ్బంది సంఖ్య పరిమితంగా ఉన్నప్పటికీ వారు కూడా సరిగ్గా విధులకు హాజరు కాక పోవడం వల్ల గిరిజనులకు వైద్యం అందని ద్రాక్షగా మారుతుందన్న అభిప్రాయాలు ఉన్నాయి. సమస్యాత్మక గ్రామాల్లో దోమల నుంచి రక్షణ కోసం దోమతెరలను పంపిణీ చేశామని వైద్యాధికారులు తెలిపారు.

## 34 జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్ల ఏర్పాటు

**- ఆన్‌లైన్‌లో ప్రారంభించిన మంత్రి దామోదర**

**సంగారెడ్డి,సెప్టెంబర్9( వెలుతురు):**

34 జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ నుంచి అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ వైద్య ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లను మంత్రి దామోదర రాజనర్సింహ ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 20 బెడ్స్ కెపాసిటీతో 34 సెంటర్స్ ఏర్పాటు- చేసుకున్నామన్నారు. క్యాన్సర్ నివారణకు నోరి దత్తాత్రేయుడి సేవలు మరువలేనివని.. దత్తాత్రేయుడిని ఆరోగ్య శాఖ సలహాదారుగా నియమించుకున్నట్టు చెప్పారు. రేడియేషన్ సెంటర్స్, మొబైల్ కాన్సర్ సెంటర్ ఏర్పాటు- చేయాలన్నది ప్రభుత్వ సంకల్పమని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. ప్రతీ గ్రామంలో మొబైల్ కాన్సర్ సెంటర్స్ పని చేస్తాయని పేర్కొన్నారు. జర్మనీ, జపాన్ వెళ్లే స్థాయిలో నర్సులు ఆలోచన చేయాలని సూచించారు. రాబోయే కాలంలో 70 శాతం క్యాన్సర్ పెరగొచ్చు. ముందస్తు స్క్రీనింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలి. నర్సింగ్ విద్యార్థులకు ఫారెన్ లాంగ్వేజెస్ లో ట్రైనింగ్ ఇప్పిస్తాం. జపాన్, జర్మనీ భాషల్లో ప్రావీణ్యం కలిగి ఉండాలని.. మన దగ్గర ఏడాదికి 3 వేల మందిని నర్సు లను తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు.

# ప్రజలకు అర్థం కాకుండా పాలకులకు భజన చేసే మేధావులు...!

**“తెలంగాణలో కొంతమంది కుహనా మేధావులు సమాజాన్ని ఒకే పక్షాన చూసే ధోరణి పెంచుకున్నారని ప్రజలు గట్టిగా ప్రశ్నిస్తున్నారు. “మేము చెప్పిందే వేదం, మేము చెప్పిందే సత్యం” అన్నట్టుగా ఏక వచనంతో మాట్లాడే, తమ అభిప్రాయాన్ని మాత్రమే సత్యంగా నిలబెట్టాలని ప్రయత్నించే ఈ ఊహనా మేధావులపై విమర్శలు రావడం సహజం. వీరికి రైతు పడుతున్న కష్టం తెలియదు, రోజూ చెత్తను తోసే పారిశుద్ధ కార్మికుడి సమస్యలు కనబడవు, ప్రతి ఉదయం మీ ఇంటి పనిమనిషి చెమటోడ్చి చేసే కష్టానికి విలువ ఇవ్వరు. కానీ టీవీల్లో చర్చల పేరుతో ఒకే విధమైన పక్షపాత భావనతో ప్రజలను మభ్యపెట్టడమే వీరి ధ్యేయంగా మారింది. తెలంగాణ ఉద్యమ సమయంలో మేధావుల పాత్ర విశిష్టమైనది. కానీ ఉద్యమం విజయవంతమైన తర్వాత కొందరు మేధావులు ప్రభుత్వాల జోలపడ్డారు. జీతాలు, లాభాలు పొందుతూ అధికారానికి బానిసలుగా మారి, ప్రజా సమస్యల కంటే పాలకుల ప్రయోజనాలకే కట్టుబడి మాట్లాడడం మొదలుపెట్టారు. ఈ తరహా మేధావులు గతంలో కీసీఆర్ పాలనలోనూ కనిపించారు.**

కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి పై మౌనం పాటించడం, విద్యార్థులకు సరైన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆలస్యం, షాదీ ముబారక్ వంటి పథకాల్లో లోపాలు, బీసీ బడ్జెట్‌లో అన్యాయం వంటి విషయాల్లో వీరు నోరు విప్పలేదు. అంతేకాదు, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన వాగ్దానాలను నిలబెట్టని పాలకులపై విమర్శ చేయకపోవడం వీరి ద్వంద్వ వైఖరిని స్పష్టంగా చూపిస్తుంది.ఒక నిజమైన మేధావి అంటే సమాజ సమస్యలపై స్పష్టంగా, నిర్మొహమాటంగా మాట్లాడాలి. కానీ కుహనా మేధావులు మాత్రం ప్రభుత్వాల బాణీకి అనుగుణంగా మాట్లాడుతున్నారు. రైతు కష్టాలు, కార్మికుల జీవన స్థితిగతులు, విద్యార్థుల భవిష్యత్తు, మహిళల సమస్యలు ఇవి అన్నీ వీరి దృష్టిలో లేవు. నిజానికి మేధావులు అంటే ప్రజలకు అద్దం పట్టే వారు కావాలి. కానీ వీరు మాత్రం పాలకులకు భజన చేసే స్థితిలో ఉండి, ప్రజా సమస్యలపై మౌనం పాటిస్తున్నారు. ప్రస్తుత రాజకీయాల్లో కూడా మేధావుల పాత్ర మళ్లీ చర్చనీయాంశం అవుతోంది. ఉదాహరణకు, కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై కొత్త నాటకానికి తెరలేపింది. బిజెపి మరోవైపు ముస్లిం రిజర్వేషన్ తీసేయాలని ప్రకటిస్తోంది. ఈ రెండు చర్యల్లోనూ అసలు ఉద్దేశ్యం ప్రజల సమస్యల పరిష్కారం కాదు. ఓటు బ్యాంకు రాజకీయమే. కానీ వీటి గురించి సూటిగా చెప్పాల్సిన మేధావులు, ఆత్మగౌరవం కలిగిన వారు కనిపించడం లేదు. బదులుగా కుహనా మేధావులు మాత్రమే ఈ నిర్ణయాలకు న్యాయబద్ధత చూపించే ప్రయత్నం చేస్తున్నారు. వీరు సమాజానికి రక్షకులుగా ఉండాలి, కానీ రాజకీయ పార్టీల రక్షకులుగా మిగిలిపోతున్నారు.కొత్తగా ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి దగ్గర కూడా ఇలాంటి మేధావులు చేరారన్న విమర్శ ఉంది. ఒక ముఖ్యమంత్రి వద్ద ఉండాల్సిన మేధావులు అంటే సమాజంపై స్పష్టమైన అవగాహన కలిగి, ప్రభుత్వానికి నిజమైన సలహాలు ఇచ్చేవారు కావాలి. కానీ భజన పరులు చేరితే పాలనలో వక్రీకరణ వస్తుంది. ప్రజలు కూడా ఇదే ప్రశ్నిస్తున్నారు“ప్రజల సమస్యలు చెబుతూ నిజాయితీగా సలహా ఇచ్చే మేధావులను పెంచుకుంటారా? లేక మీ భజన చేసే వారిని చుట్టూ పెట్టుకుంటారా?” అన్న ప్రశ్నకు సమాధానం చెబితేనే రేవంత్ రెడ్డి నిజమైన ప్రజా నాయకుడిగా నిలబడగలరు.

### కుహనా మేధావుల వల్ల సమాజంపై ప్రభావం

వీరి పక్షపాతం వల్ల సమాజం విభజనకు గురవుతోంది. మీడియా చర్చల్లో ఒకే రకమైన వాదనలు వినిపిస్తే ప్రజలు తప్పుదోవ పడతారు. మేధావుల బలం ప్రజాస్వామ్యంలో ఎంతో ముఖ్యమైనది. కానీ మేధావులు నిజాయితీ కోల్పోతే ప్రజాస్వామ్యం బలహీనవడుతుంది. అందుకే ఇలాంటి కుహనా మేధావులను సమాజం ఎండ కొట్టాల్సిన అవసరం ఉంది. వీరి అసలు రూపాన్ని బహిర్గతం చేయడం ద్వారా మాత్రమే ప్రజలలో చైతన్యం పెరుగుతుంది. వీరు సన్యాసులు కాదు, పాలకుల భాజగణ్యులు. ప్రజలను మోసం చేసే అబద్ధగాళ్లు. వీరిని బయటపెట్టడం సమాజ ధర్మం. ప్రజలు కోరుకునేది నిజమైన మేధావులు. సమాజం ఎక్కడ తప్పు జరుగుతుందో చూపించే వారు కావాలి. ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే వారు కావాలి. రైతు, కార్మికుడు, విద్యార్థి, మహిళ, వెనుకబడిన వర్గాల బాధలు బయట పెట్టే వారు కావాలి. అప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యం బలపడుతుంది. లేకపోతే కుహనా మేధావుల భజనతో ప్రభుత్వాలు నడుస్తూ, ప్రజా సమస్యలు పెరుగుతూనే ఉంటాయి. కుహనా మేధావుల ప్రభావం తగ్గకపోతే ప్రజాస్వామ్యం వంచనకు గురవుతుంది. తెలంగాణలో కుహనా మేధావుల పాత్రపై చర్చ అనివార్యం. వీరు సమాజానికి నిజమైన మిత్రులా? లేక అధికారానికి బానిసలా? అన్నది ప్రజలు తేల్చుకోవాలి. ఒకవైపు కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ పై రాజకీయ నాటకాలు, మరోవైపు బిజెపి ముస్లిం రిజర్వేషన్ పై పిచ్చి వాదనలువీటిని సమాజానికి నిజం చెప్పాల్సిన వారు మేధావులు. కానీ కుహనా మేధావులు మాత్రం అధికారానికి వంగి భజన చేస్తున్నారు. ప్రజల ఆవేదన ఇదే“నిజమైన మేధావులు ముందుకు రావాలి, కుహనా మేధావులను ఎండ కొట్టాలి.” ప్రజల పోరాటం నిజమైన మేధావుల కోసం. నకిలీ మేధావులను మోసపూరిత బాజగణ్యులను సమాజం బహిర్గతం చేయాల్సిన సమయం ఇదే.



మన్నారం నాగరాజు



## బాసరలో శరన్నవరాత్రి ఉత్సవాలు

**బాసర,సెప్టెంబర్9( వెలుతురు):**

బాసర సరస్వతీ అమ్మవారి సన్నిధిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో సెప్టెంబర్22వ తేది నుంచి దసరా మహోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. అక్టోబర్ 3వ తేది వరకు జరిగే ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులు ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలు గురించి చర్చించారు. అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయాలు, వివిధ మండపాలకు ప్రతి ఏడాది మాదిరిగానే విద్యుత్‌దీపాలతో అలంకరించాలని అందుకు సంబంధించి పనుల కోసం టెండర్లు పిలవాలని నిర్ణయించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు, అక్షరాభ్యాసాలకు లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఇవో తెలిపారు.

# యువతులు ఫిట్నెస్‌పై దృష్టి పెట్టాలి

**- ఫిట్నెస్ ట్రైనర్ అను ప్రసాద్**





**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:** యువతులు, మహిళలు ఫిట్నెస్‌పై ప్రత్యేక దృష్టి సారించి నిత్యం వ్యాయామం, యోగ వంటి ఆరోగ్యాన్ని పెంపొందించే అంశాలను అలవాటు చేసుకోవాలని ప్రముఖ ఫిట్నెస్ ట్రైనర్ అను ప్రసాద్ సూచించారు. నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక ఫిట్నెస్ క్యాంపులో ఆయన మాట్లాడారు. క్షణం తీరికలేని నగర జీవితంలో శారీరక శ్రమ తగ్గిపోవడంతో పలు రకాల వ్యాధుల బారిన పడాల్సి వస్తుందని చెప్పారు. ముఖ్యంగా యువతులు, మహిళలు ఊబకాయం వంటి సమస్యలతో అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో యుక్త వయసు నుంచే వ్యాయామం, జుంబా, డ్యాన్స్ వంటి ఫిట్నెస్ కార్యక్రమాలు చేయాలని అను ప్రసాద్ సూచించారు. విద్యార్థి దశ నుంచే వ్యాయామానికి సమయం కేటాయించడం ద్వారా భవిష్యత్తులో తలెత్తే సమస్యలను నివారించవచ్చని కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి ఉదయశ్రీ అనిత పేర్కొన్నారు. క్యాంపులో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ చంద్ర ముఖర్జీ, ట్రైనర్ అను ప్రసాద్‌ను అభినందించారు. విద్యార్థులకు స్కిప్పింగ్ రోప్స్, షటిల్ బ్యాట్స్, గ్రిప్పర్స్ పంచిపెట్టారు.

# ప్రమాదవశాత్తు సాగర్ ఎడమ కాలువలో పడి చనిపోయిన పున్న సాంబయ్య కూతురు నిత్యను ఆదుకోవాలి

## సచివాలయంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా గారి కార్యాలయంలో వినతి పత్రం సమర్పించిన బీసీ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:** ఈ నెల సెప్టెంబర్ 5వ తేదీ శుక్రవారం రోజు నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం ఆగా మోత్కూరు గ్రామానికి చెందిన చెందిన తండ్రి పున్న సాంబయ్య,కుమారుడు శివమణిలు వినాయక నిమజ్జనం సందర్భంగా వేములపల్లి మండలం కేంద్రంలోని సాగర్ ఎడమ కాలువలో ప్రమాదవశాతు పడి ఇద్దరు మరణించడం జరిగిందని.ఆమె కుమార్తె నిత్యను ఆదుకోవాలని సచివాలయంలోని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా కార్యాలయంలో వినతి పత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.ప్రస్తుతం నిత్య బీసీ గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుకున్నది చిన్నప్పుడే ఆ అమ్మాయి తల్లి మరణించడం,ప్రస్తుతం తండ్రి, అన్న చనిపోవడం చాలా బాధాకరం అని ఆమె భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆమెను ఆదుకోవాలని లింగం గౌడ్ కోరారు.ఆయనవెంట గోదా రవీందర్, భూపతి నరేశ్ గౌడ్ ఉన్నారు.

# హైడ్రా కమిషన్నర్ రంగనాధ్ వర్టెక్స్ వర్మ తో ప్రాణహాని ఉంది

**- మీడియా సమావేశంలో వెల్లడించిన న్యాయవాది సుంకరి నరేష్**



**బషీర్ బాగ్ వెలుతురు 9 సెప్టెంబర్:** వర్టెక్స్ హోమ్స్ అధినేత రియల్టర్ వర్మా తో హైడ్రా కమిషనర్ రంగనాథ్ కుమ్మక్కయ్యి, తనతో ముడుపులు తీసుకొని తనపై తప్పుడు కేసులు పెట్టారని సామాజికవేత్త, హైకోర్ట్ న్యాయవాది సుంకర నరేష్ అన్నారు. తాను ఫేక్ సర్టిఫికెట్స్ సమర్పించానని బార్ కౌన్సిల్ నుంచి సస్పెండ్ చేశారంటూ పత్రికల్లో తప్పుడు ప్రకటనలు హైడ్రా కమిషనర్ ఇప్పిస్తున్నారని ఆరోపించారు. ఇమేరకు, మంగళవారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో అయన మీడియాతో మాట్లాడారు. తుక్కుగూడలో తన క్లయింట్ చైతన్య రెడ్డి (హనుమాన్ మూవీ ప్రొడ్యూసర్) చెందిన 7 ఎకరాల 10 గుంటల స్థలంలో కొంత భాగాన్ని ఆక్రమించి వర్టెక్స్ వర్మ అనే రియల్టర్ రోడ్డు వేశాడని తెలిపారు. ఈ విషయం ఒక యూట్యూబ్ ఛానల్ లో ప్రసారం అయ్యి వైరల్ కావడంతో జీర్ణించుకోలేని వర్టెక్స్ వర్మ ల్యాండ్ సెటిల్మెంట్ కోసం తాను చైతన్య రెడ్డిని రూ.50 లక్షలు డిమాండ్ చేసినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రోద్భలంతో హైడ్రా ఎసిపితో ఫిర్యాదు చేయించినట్లు తెలిపారు. ప్రస్తుతం చైతన్య రెడ్డి అజ్ఞాతంలో ఉన్నారని ఆమె బయటికి వస్తే నిజానిజాలు బయటపడతాయని తెలిపారు. తనకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ , వర్టెక్స్ వర్మ తో ప్రాణహాని ఉందని... న్యాయవాది సుంకర నరేష్ తెలిపారు.

**తూర్కయంజాల్ గ్రామం లో శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నిర్వాహణకు గాను సెల్ టవర్ పెట్టడానికి నిర్ణయించుకున్నారు కానీ కాలనీవాసులు అభ్యంతరం తెలిపినారు కావున వారి అభ్యంతరం మేరకు మరియు ఇబ్రహీంపట్నం కాన్స్టెన్సీ ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి వారి సలహా మేరకు ఈ యొక్క సెల్ టవర్ నిర్మాణాన్ని విరమించుకుంటున్నాము .. శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం**

**తూర్కయంజాల్ వెలుతురు సెప్టెంబర్ 09:**

# ఫిజియోథెరపిస్టులు కనిపించని వైద్యులు

**- ఫిజియోథెరపిస్టులకు సత్కార కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్ కార్యదర్శి తాళ్ల అంజయ్య**



**వెలుతురు, హైదరాబాద్ సెప్టెంబర్ 09:** మానవ శరీర కదలికలకు ఫిజియో థెరపీ ఎంతగానో ఉపయోగపడు తుందని, దీంతో రోగులు ఉపశమ నం పొంది ఆరోగ్యవంతులు అవు తున్నారని 320ఎ జిల్లా లైన్స్ క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ తాళ్ల అంజయ్య అన్నారు. ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి సికింద్రాబాద్ లోని లైన్స్ క్లబ్ హాల్లో జరిగిన ఫిజియోథెరపిస్టులను ఆ యన సన్మానించి ప్రసంగించారు. లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ క్లబ్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్ర మం అధ్యక్షులు డాక్టర్ సూర్య నారాయణ మాస్టర్ ఆధ్వర్యంలో జరి గింది. రోగులకు ఆయా సంబంధిత డాక్టర్లు ఆపరేషన్ చేసిన తర్వాత రోగి కోలుకునేందుకు ఫిజియోథెర పిస్టు నెలల తరబడి సేవలు అందిం చడం వల్ల రోగులు త్వరితగతిన కోలు కోవడం జరుగుతుందన్నారు. ఫిజియోథెరపిస్టులు రోగికి ఒక స్నే హితుడిగా, బంధువుగా మారిపో యి సేవలు అందిస్తారని రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ నైనా దేవి అ న్నారు. రోగుల ఇళ్లకు వెళ్లి ఫిజియో థెరపిస్టులు సేవలు అందించడం రోజురోజుకు పెరుగుతుందని దీంతో ఫిజియోథెరపిస్టులకు ఆదరణ గౌరవం పెరిగిందన్నారు. అపూర్వ లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సూర్య నారాయణ మాస్టర్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ అపూర్వ ఆధ్వర్యంలో తాము ఎల్లవేళలా ఆపదలో ఉన్న వారికి, పేద ప్రజలకు, విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నా మన్నారు. సేవలందిస్తున్నటువంటి డాక్టర్లకు తాము ప్రతి సంవత్సరం సన్మానించి వారిని ప్రోత్సహిస్తున్నా మన్నారు. ప్రత్యేకంగా నేడు సన్మా నించడం తమ అదృష్టం అని తెలి పారు. భవిష్యత్తులో ఫిజియోథెర పిస్టుల కోసం ఏదైనా లైన్స్ క్లబ్ నుం చి సహాయ సహకారాలు కావాలం టే తాము ఎల్లవేళలా ముందుంటా మని వివరించారు. యోగా మాస్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఫిజి యోథెరపిస్టులు తెర వెనక ఆస్ప త్రుల్లో సేవలు అందిస్తుంటారని వారికి తాము అండగా ఉంటామని వివరించారు. లైన్స్ క్లబ్ జిల్లా డైరీ చీఫ్ ఎడిటర్ పవన్ కుమార్ మాట్లా డుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తా ము తరచూ పేద ప్రజలకు సేవలు అందించే వైద్యులకు తాము ఏ విధ మైన సహకారానికైనా ముందుం టామన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మాజీ రీజన్ చైర్పర్సన్ మా శంకర్, ఫిజియోథెరపిస్ట్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సభ్యులు శ్రీదేవి శ్రీ కాంత్ ,కిషోర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో 56 ఫిజియోథెరపిస్టులను సన్మానిం చారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఆరుట్ల గ్రామం బీరప్ప దేవాలయం వద్దకు సీసీరోడ్డు ప్రారంభోత్సవం

**- అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం**

**- మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**



**మంచాల వెలుతురు సెప్టెంబర్ 9:** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో కురుమ సంఘం బీరప్ప దేవాలయం వద్దకు సిసీరోడ్డు కోసం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో పదిలక్షల రూపాయల మంజూరు అయ్యాయి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల బాషా ప్రధాన కార్యదర్శి దాసరమోని రమేష్ ఆధ్వర్యంలో మంగళవారంరోజు జపాల రోడ్డు నుండి బీరప్ప దేవాలయం వద్దకు సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మ0త్ రెడ్డి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రియతమా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఎన్నికల సమయంలో కురుమ సంఘం బీరప్ప దేవాలయం అభివృద్ధికి కృషిచేస్తాను అని ఇచ్చిన వాగ్దానం మేరకు బీరప్ప దేవాలయం వద్దకు సీసీరోడ్డు నిర్మాణం కోసం పదిలక్షల, రూపాయలు మంజూరు చేయటం జరిగింది ఆరుట్ల గ్రామంలోఎన్నికల సమయంలోప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో అన్ని అభివృద్ధి పనులు ప్రారంభించడం జరుగుతుంది అన్నారు ప్రజాసంక్షేమం అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్, సాతిరిఎల్లేష్, మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్ ఆరుట్ల మాజీ సర్పంచ్ లు సుంకరి పాండరినాథ్ గౌడ్ అనంగల్ల యాదయ్య వీఆర్ వన్,ఫౌండేషన్ చైర్మన్, వేంకటేశ్వర రెడ్డి మాజీఎంపీటీసీ కావాలి శ్రీనివాస్, ముదిరాజ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నరసింహగౌడ్, మారబౌరమ్మ లక్ష్మణ్ కంబాలపల్లి బుగ్గరాములు బుట్టి కృష్ణ ముదిరాజ్, కాంగ్రెస్, పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య ముదిరాజ్ తలారి కృష్ణ అంతటి రాజు గౌడ్, మారగోని మాసయ్యగౌడ్.చిందం ఐలయ్య మార సురేష్ బుడిగల పరమేష్ ఆర్ల శ్రీకాంత్, బీర్ మల్లేష్ కురుమ సంఘం అధ్యక్షుడు మార బీరప్ప. కురుమ సంఘం సభ్యులు చిందం రఘుపతిరావు బీరయ్య చిందం జంగయ్య చిందం శ్రీశైలం యాదయ్య సాయి తదితరులు పాల్గొన్నారు

# 7వ ఆల్ ఇండియా "ప్రిజన్ డ్యూటీ మీట్ - 2025" ను ప్రారంభించిన గవర్నర్



**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 09:** 7వ ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్ – 2025 మంగళవారం హైదరాబాద్ లోని ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ జైళ్ళు మరియు శిక్షణా సేవల విభాగం, కేంద్ర హోంశాఖకు చెందిన బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సంయుక్తంగా నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై మొదటిసారిగా ఏర్పాటు చేసిన



టెక్నాలజీ ఎక్స్‌పో మరియు జైలు ఉత్పత్తుల స్టాళ్లను, డ్యూటీ మీట్‌ను ప్రారంభించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సవరణాత్మక సంస్కరణలు ప్రశంసనీయమైనవి. 2024 గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంచి ప్రవర్తన కనబరిచిన 231 మంది ఖైదీలను ముందుగానే విడుదల చేయడం జరిగింది. వీరిలో జీవిత ఖైదీలు, ఇతర ఖైదీలు ఉన్నారు. ఇది కేవలం శిక్ష మన్నించడమే కాక, వారికి కొత్త జీవితం ఇచ్చే ఆశాకిరణం. విడుదలైన ఖైదీల పునరావాసం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇంధన స్టేషన్లలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం, మహిళలకు కుట్టుమిషన్లు ఇవ్వడం వంటి కార్యక్రమాలు వారిని తిరిగి సమాజంలో స్థిరపడేలా సాయం చేశాయి. క్షమాభిక్షతో పాటు పునరావాసాన్ని కలిపిన ఈ విధానం నిజమైన సంస్కరణకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం 21 రాష్ట్రాలు మరియు 3 కేంద్రపాలిత ప్రాంతాల నుండి 1222 మందికి పైగా అధికారులు, సిబ్బంది పాల్గొనడం విశేషం. మొత్తం 36 విభాగాలలో ప్రొఫెషనల్, క్రీడా మరియు సాంస్కృతిక పోటీలు జరుగుతున్నాయి. టెక్నాలజీ ఎక్స్‌పోలో ఆధునిక జైలు సాంకేతిక పరిజ్ఞానాలు ప్రదర్శించబడుతున్నాయి. అలాగే ఖైదీలు తయారు చేసిన ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ఐఏఎస్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ (హోం) రవి గుప్తా, ఐపీఎస్, తెలంగాణ డీజీపీ డాక్టర్ జితేందర్, ఐపీఎస్, ఇంటెలిజెన్స్ డీజీ బి. శివధర్ రెడ్డి, ఐపీఎస్, బిపిఆర్అండ్‌డీ అదనపు డీజీపీ రవి జోసెఫ్ లోక్కు, ఐపీఎస్, ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్, ఐపీఎస్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ మీట్ సెప్టెంబర్ 11 వరకు కొనసాగనుంది. ప్రొఫెషనల్ పోటీలు, బహిరంగ క్రీడలు, ఫైన్ ఆర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాలతో జైలు శాఖ సిబ్బంది మధ్య క్రమశిక్షణ, ఐక్యత, స్నేహభావానికి ఇది వేదిక కానుందని తెలంగాణ రాష్ట్ర ప్రిజన్స్ అండ్ సి.ఎస్. డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ తెలిపారు.

# సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వస్తు నారి స్వశక్తు పరివార్ అభియాన్ ( అతివా ఆరోగ్యమస్తు)..



**రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 09:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వస్తు నారీ స్వశక్తు పరివార్ అభియాన్ ( అతివా ఆరోగ్యమస్తు) కార్యక్రమంలో మన జిల్లాలో కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నాడు మరియు అక్టోబర్ రెండో తేదీలలో మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని మరియు సెప్టెంబర్ 18 నుండి అక్టోబర్ ఒకటో తేదీ వరకు ప్రతిరోజు 10 ఆరోగ్య క్యాంపులు స్పెషలిస్టు వైద్యులచే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 04 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 04 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు ,01 సామాజిక ఆరోగ్య కేంద్రం మరియు 01 ప్రైవేటు ఆసుపత్రి లలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. హెల్త్ క్యాంపు లలో మహిళల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు అందించడం జరుగుతుంది ముఖ్యంగా 1) మహిళ ఆరోగ్య సంరక్షణకు స్క్రీనింగ్ ప్రక్రియ. 2) మాతృ మరియు శిశు సంరక్షణ స్క్రీనింగ్. 3) మహిళలకు మరియు యుక్త వయసు బాలికలకు రుతుసంబంధ సమస్యలు పోషకార అవగాహన. 4) టీబి స్క్రీనింగ్ చికిత్స ద్వారా టీబి ముక్తు అభియాన్ కార్యక్రమం మరియు ఇతర స్త్రీలకు సంబంధించినఅన్ని రకాల ఆరోగ్య సమస్యల పరిష్కారం కొరకు హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్యాంపులలో స్పెషలిస్ట్ వైద్యులచే స్క్రీనింగ్ నిర్వహించడం జరుగుతుంది ఈ క్యాంపులలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది ఈ హెల్త్ క్యాంపులను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు నగరాలు మరియు గ్రామాలలోని యువజన సంఘాలు స్వయం సహాయక మహిళా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రముఖుల సమన్వయంతో నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మెగా హెల్త్ క్యాంపులు జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం ఇతరు శాఖలు మరియు వివిధ సంఘాల సమన్వయంతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విజయ పూర్ణిమ, డాక్టర్ గీత, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ నాగేంద్రబాబు ,డాక్టర్ రాధిక, డాక్టర్ పూనమ్ మరియు డాక్టర్ రాకేష్ మరియు డెమో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# దండుమైలారం జిల్లాపరిషత్ పాఠశాలలో తెలంగాణ భాషదినోత్సవ వేడుకలు



**ఇబ్రహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 9:** ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం గ్రామం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు గోవర్ధన్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజాకవి కాళోజి దినోత్సవ వేడుకలు నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషదినోత్సవ వేడుకలు పాఠశాల ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా పాఠశాల తెలుగు భాష ఉపాధ్యాయురాలు అనిత మరియు విజయలను శాలువాలతో సన్మానించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్ ఈ సందర్భంగా సోషల్ ఉపాధ్యాయుడు పూజరిరమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజి కవితలను ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన రాసిన గ్రంథం గొడవ గురించి వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## వెల్లంకి గ్రామపంచాయతీని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శన.



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 09**

మండలోని వెల్లంకి గ్రామపంచాయతీని ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోని ప్రజా ప్రతినిధులు, అధికారులు సందర్శించినారు. గ్రామంలోని మౌలిక సదుపాయలైన గ్రామపంచాయతీ కార్యాలయం, రైతు వేదిక, గ్రంధాలయంను సందర్శించి సదుపాయాల కల్పన పట్ల సంతృప్తి వ్యక్తం చేసినారు. ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్డిఓ సురేష్, డి ఎల్ పి ఓ ప్రతాప్ నాయక్, ఎంపీడీఓ రాములు, ఎంపీవో రావుఫ్ అలీ, ఏఈ పి ఆర్ గాలయ్య, ఏఈఆర్డబ్ల్యూ ఆశిష్ రాఘవ, ఏపీవో వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్ సుచరిత, పంచాయతీ కార్యదర్శులు మోహన్, సుధ మరియు అంగన్వాడీ, ఆశా,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత.

**- రామన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి.నాగరాజు**

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 09**



09.09.2025 రోజు తెల్లవారుజామున శోభనాధపురం గ్రామా శివారులో ఉన్న మూసి వాగు నుండి ఇసుకను అక్రమంగా తరిలిస్తున్నరని నమ్మదగిన సమాచారం రాగా అట్టి సమాచారం మేరకు రామన్నపేట పోలీసువారు గస్తీ నిర్వహించగా నిదాన్ పల్లి గ్రామా శివారులో ఉన్న x రోడ్డు దగ్గర నుండి ఒక ఇసుక లోడు తో ఉన్న ట్రాక్టర్ రావడం తో అట్టి ట్రాక్టర్ ను పట్టుబడి చేసి అనుమతుల గురించి అడుగగా అతని దగ్గర ఎటువంటి అనుమతులు లేవని చెప్పగా అతని వివరాలు తెలుసుకొనగా అతను శోభనాధపురం గ్రామానికి చెందినా గంగాదరి ఆంజనేయులు అని తెలిసినది. తరువాత పొలిసు స్టేషన్ కు అట్టి ట్రాక్టర్ తీసుకోని వచ్చి చట్ట ప్రకారం చర్యల గురించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడమైనది. ఏవరైన ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మూసి వాగు నుండి ఇసుకను తరలిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 09**

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ తెలంగాణ భాష కోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి కాళోజీ నారాయణరావని, ధిక్కారస్వరం అంటేనే కాళోజీయని, ఎక్కడ అన్యాయం జరిగినా అన్యాయాన్ని ప్రశ్నించే నైజం కాళోజీ సొంతమని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బడిపలుకుల భాష కాకుండా పలుకుబడుల భాష కావాలని, మనం మాట్లాడుకునే భాషలోనే కవులు, రచయితలు రచనలు చేయాలని కోరిన వ్యక్తి కాళోజీయని అన్నారు. కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ ప్రజల గొడవను తన గొడవగా భావించి అనేక రచనలు చేసి 'నా గొడవ' అను కవితా సంపుటిని వెలువరించాడని, జీవితాంతం తెలంగాణ సమాజం కోసం పాటుపడిన వ్యక్తి కాళోజీయని అన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.చిన్న బాబు, ఐ క్యుఎ సి కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ నీలిమ, పాలనాధికారి జి. కరుణాకర్ తో పాటు అధ్యాపకులు డాక్టర్ జి. సునీత, డాక్టర్ డి.కిషన్, డాక్టర్ పి.బ్రహ్మం, డాక్టర్ ఎం. రవీందర్ రావు,అమరేందర్, ఆంజనేయులు, నరేష్, శ్రీనివాస్, రవి,రాధిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయూత



**వెలుతురు, చారకొండ సెప్టెంబర్ 09 :**

చారకొండ మండలం, జేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీరేణుక ఎల్ల మ్మ దేవాలయ నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ అండగా నిలిచా రు. మేరకు ఆలయ కమిటీ సభ్యు లు, యువత ఇటీవల బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిట బుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి దే వాలయ నిర్మాణం కోసం మీ సహా య సహకారాలు అందించాలని కోరారు. వెంటనే స్పందించిన ఉప్ప ల వెంకటేష్.. తన ట్రస్టు ద్వారా దే వాలయ నిర్మాణానికి 50 బస్తాల సిమెంట్ అందజేశారు. ఈ సంద ర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా యొక్క దేవాల య నిర్మాణానికి సహకరించిన ఉప్పల వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో దేవాల య నిర్మాణ అభివృద్ధికి మరింత కృ షి చేస్తానని చెప్పినట్లు వారు తెలి పారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసు లు, వెంకటయ్య, శేఖర్, రమేష్, ప రుశురాం, నరేందర్ తదితరులు పా ల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం.

**- భువనగిరి -చిట్యాల ప్రధాన రహదారిలో ఉన్న గుంతలను తక్షణమే పూడ్చాలి.**

**- సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం.**

**- సిపిఎం ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన**



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 09**

చిట్యాల-భువనగిరి ప్రధాన రహదారి గుంతలమయంగా మారి ప్రజల ప్రాణాలు తీస్తున్న ప్రభుత్వం యంత్రాంగం పట్టించుకోవడంలేదని వెంటనే నాలుగు లైన్ల రోడ్డు గా మార్చాలని, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో తుమ్మలగూడెం సమీపంలో భువనగిరి ప్రధాన రోడ్డును పరిశీలన చేసి గుంతల మయంగా మారిన రోడ్డు వద్ద మండల నాయకత్వంతో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం వేలాది అంతర్రాష్ట్ర వాహనాలు నడిచే ఈ ప్రధాన రోడ్డు సింగిల్ రోడ్డు కావడంతో రోడ్డు మొత్తం అత్యంత ప్రమాదకరంగా మారి గుంతల మయం అయ్యి నిత్యం ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలు పోతున్నవని అన్నారు. ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన రోడ్డు దుస్థితి మారడం లేదని పెద్ద పెద్ద అగాధాలుగా కనిపిస్తున్న ఈ రోడ్డు గుంతలను చూసి కనీసం ఆర్ అండ్ బి అధికారులు తాత్కాలికమైన మరమ్మత్తులు కూడా చేయడం లేకపోవడం ప్రభుత్వ పనితనానికి నిదర్శనం అని అన్నారు. రాత్రివేళ ద్విచక్ర వాహనాలు రావాలంటే భయాందోళన గురికావాల్సిన పరిస్థితి ఏర్పడింది. నాలుగు రోడ్లుగా మంజూరు చేస్తామని చెప్పిన ప్రభుత్వ హామీ రెండు సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి కాలేదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నాలుగు రోడ్లుగా మార్చి తక్షణం ప్రమాదకరంగా మారిన గుంతలను వెంటనే పూడ్చాలని ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, మండల కమిటీ సభ్యులు మీర్ ఖాజా అలీ, ఎండీ రషీద్,గొరిగే సోములు, పులి బిక్షం, గన్నెబోయిన శ్రీనివాస్, శానాగొండ వెంకటేశ్వర్లు, జనపాల లక్ష్మణ్,గుండాల ప్రసాద్,పావిరాల మత్స్యగిరి, అప్పం సురేందర్, కంటేశ్వర్ రమేష్, ఆముద ఆంజనేయులు, గుణగంటి మల్లేశం, జల్లెల మల్లేశం, గట్టు జ్యోతిబసు, గట్టు నర్సయ్య, శేషాచారి, జనపాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సుష్మ రాజ్ గోపాల్ గౌడ్ కుటుంబానికి పరమార్శ గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్

**నెల్లికుదురు వెలుతురు సెప్టెంబర్ 09:**

నెల్లికుదురు మండలం బొడ్లాడ గ్రామ తాజా మాజీ సర్పంచ్ మండ సుష్మ రాజగోపాల్ గౌడ్ తండ్రి రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి జలగం వెంకన్న అకాల మరణం చెందగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వెంకన్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలిపి సుష్మ రాజగోపాల్ గౌడ్ కి, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు సిపిఎం రాష్ట్ర నాయకులు భిక్షమయ్య గౌడ్ దంపతులు, కేసముద్రం కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్..ఈ పరామర్శలో వీరితోపాటు మాజీ సర్పంచ్ నరేందర్ ఉన్నారు.





## దేశ భవిష్యత్తులో గురువుల పాత్ర అత్యంత ముఖ్యమైనది

**- డాక్టర్ పెండెం కృష్ణ కుమార్**

**సూర్యాపేట జిల్లా వెలుతురు సెప్టెంబర్ 09:**



టీచర్స్ డే సందర్భంగా సూర్యాపేట జిల్లాలోని అన్ని కేడర్లలోని ఉపాధ్యాయ, అధ్యాపకులకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, 400 పాత్రల నటుడు, విభిన్న పాత్రభినయ కళాకారుడు, రచయిత, పర్యావరణవేత్త, సోషల్ వర్కర్ డా. పెండెం కృష్ణ కుమార్ తన స్వంత నిధులతో తన డా.పెండెం కృష్ణ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేటలోని పద్మశాలి భవన్ నందు గురుపూజోత్సవంలో భాగంగా 38



ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఘనమైన సన్మానం చేశారు.జిల్లాలో విద్యార్థుల నమోదులో ముందున్న తిరుమలగిరి ఉన్నత పాఠశాలకు జిల్లా స్థాయి ఉత్తమ పాఠశాలగా గుర్తించి సత్కరించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనలో, ఉత్తీర్ణతలో విశేష కృషి చేసి, పని చేసే పాఠశాలల బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తూ ఉపాధ్యాయ వృత్తినే పరమావధిగా భావిస్తున్న ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారికి అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డా. పెండెం కృష్ణ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డును మరింత బాధ్యతగా తీసుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు మంచి విద్యలు నేర్పి అభివృద్ధి చెందేలా ప్రయోజకులను చేసి దేశానికి అందించాలని ప్రతి ఒక్కరికి దేశభక్తి ,విద్య,సమాజం పట్ల అవగాహన,హక్కులు,విధులు ధైర్యం, మత్తు పదార్థాల వలన జరిగే హాని గురించి, పర్సనాలిటీ డెవలప్మెంట్,స్పోర్ట్స్ లలో విద్యార్థినీ,విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసి వారికి ఏ రంగంలో ఆసక్తి ఉందో వారిని ఆయా రంగాలలో ప్రోత్సాహిస్తూ, మన దేశానికి ఉత్తమ పౌరులనను అందించే బాధ్యత గురువులపై ఉందని,కనుక ఆదిశలో కృషి చేయాలని కోరారు.సమ సమాజాన్ని స్థాపించే గురుతర బాధ్యత ఉపాధ్యాయులకు మాత్రమే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతం సంధ్య రాణి గారు స్వాగతోపన్యాసంలో డా,, పెండెం కృష్ణ కుమార్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ నాలుగు సార్లు సాధించి సూర్యాపేటకు ప్రపంచ స్థాయిలో పేరు తీసుకు రావడం, తన సొంత నిధులతో 33 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారని,400 పైగా గొప్ప పాత్రలలో నటించి, గొప్ప నటులుగా, రచయితగా,పర్యావరణవేత్తగా, సోషల్ వర్కర్గా కృష్ణ కుమార్ గారు ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో రకాలుగా సేవలందిస్తున్నారని, పర్యావరణ,వరల్డ్ కాయిన్స్ నోట్స్ స్టాంపుల ప్రదర్శనలతో సమాజానికి విజ్ఞానాన్ని అందజేస్తున్నారని,ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ఈరోజు గురువులపై వారికున్న అభిమానంతోనే ఈ కార్యక్రమం తన సొంత నిధులతో చేయడం అభినందనీయమని అన్నారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు కందిబండ శ్రవణ్ కుమార్,యర్రంశెట్టి రాంబాబు మరియు సూర్యాపేట మండల విద్యాశాఖాధాకారి శేషగాని శ్రీనివాస్ గౌడ్,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్ లు వారి ఉపన్యాసాలలో మాట్లాడుతూ కృష్ణకుమార్ చేస్తున్న సేవలను,ఎన్నో సత్కార్యాలు చేస్తున్నందుకు, మంచి సమాజం కొరకు కృషి చేస్తున్నారని అభినందించారు.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ సన్మాన గ్రహీతలను గొడితాల వెంకటేశ్వర్లు,చిటిపోలు గిరిప్రసాద్ లు వేదిక పైకి ఆహ్వానించగా కస్తూరి కిషన్ ప్రసాద్,పులుసు అశోక్ కుమార్,నల్ల శ్రీనివాస్,డాక్టర్ సతీష్ బాబు,పెండెం వెంకటేశ్వర్లు,కస్తూరి శ్రీనివాసులు,గోనె సందీప్ లు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాల గోపాల కిషన్,చిలుకూరి గోవర్ధన్,హమీద్ ఖాన్,మిర్యాల సుధాకర్,పెండెం చంద్రశేఖర్,చంద్రమౌళి,నల్గొండ జిల్లా అవార్డు గ్రహీత సంగెం వెంకట్ మోహన్,యాదాద్రి భువనగిరి జిల్లా అవార్డు గ్రహీత మందడి నరేష్ రెడ్డి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా కాలోజీ నారాయణ రావు జయంతి వేడుకలు

**- తెలంగాణ యాస భాష కోసం కృషి చేసిన మహాకవి కాలోజీ**

**- ఇన్చార్జి హెచ్ఎం అమృతయ్య**

**తిరుమలగిరి (సాగర్ ) వెలుతురు, సెప్టెంబర్ 9:**



స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ ఉద్యమ నేత మహాకవి కాలోజి నారాయణరావు తెలంగాణకు అందించిన సేవలు చిరస్మరణీయమని తిరుమలగిరి హైస్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఆకురాతి అమృతయ అన్నారు.కాలోజి నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలోజి నారాయణరావు తన రచన ద్వారా ప్రజలను చైతన్య పరిచారని గుర్తు చేశారు ఆయన ఆశయాలను, ఆలోచనలను భావితరాలకు అందులో విద్యార్థులకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కాలోజి నారాయణరావు జీవితాంతం తెలంగాణ యాస,భాష కోసం తీవ్రంగా కృషి చేసి అనేక మైనటువంటి రచనలు, కథలు తీసుకొచ్చి సాహిత్య రంగానికి నిలిచారన్నారు.తెలుగు ఉపాధ్యాయురాలు మంజుల పద్మ ఉపాధ్యాయుడు కుమారస్వామిలు మాట్లాడుతూ కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా అప్పటి ప్రభుత్వ 2014 నుంచి తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వైస్ సరోజినీ దేవి, ఎస్.కె గౌస్య, పత్తిపాటి వినయ్ కుమార్, డాక్టర్ మీరావత్ బాలునాయక్,లక్ష్మీరాం, అనితా దేవి,సాయిబాబా, సత్యనారాయణ,రాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గా గణపతిరాజ్ గౌడ్

**ఇల్లందకుంట వెలుతురు సెప్టెంబర్ 09:**



కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన గీతా వృత్తిదారుడు బొమ్మిడి గణపతి రాజ్ గౌడ్ ను నియమిస్తు ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కె వీరస్వామిగౌడ్. గత 8 సంవత్సరాలుగా సర్వాయి పాపన్న పోరు వారసుడిగా సంఘానికి గౌడ గీతా వృత్తిదారుల సంక్షేమానికి పాటు పడుతున్న గణపతి రాజ్ గౌడ్ ను తిరిగి 2వసారి గుర్తించి రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గా నియమించినదుకు గణపతి రాజ్ గౌడ్ మాట్లాడుతు గీతా వృత్తిదారులకు ఎల్లపుడు అందుబాటులో ఉండి రాష్ట నాయకత్వానికి విధేయుడుగా పాపన్న అందించిన స్ఫూర్తితో రాజకీయాలకు అతీతంగా సేవలు అందిస్తానని గణపతిరాజ్ గౌడ్ అన్నారు. నా మీద నమ్మకంతో నన్ను నియమించిన రాష్ట నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఖేడ్ మైనారిటీ గురుకులంలో ఘనంగా తెలంగాణ మాతృ భాష దినోత్సవం



**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 09 :**
నారాయణఖేడ్ పట్టణంలోని మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో తెలంగాణ తెలుగు భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాములు మాట్లాడుతూ కాళోజి రావు రాసిన కవితలను విద్యార్థులకు గుర్తు చేస్తూ పాలు పంచుకున్నారు. ముఖ్యంగా కాళోజి రావు రాసిన ఒక సిరా చుక్క లక్ష మేదళ్లకు కదలిక, పుట్టుకచావు నీది బతుకంత దేశానిది, కాలంబు రాగానే కాటేసి తీరాలే వంటి మొదలగు కాళోజి కవితలను గుర్తు చేశారు. ఇందులో భాగంగా తెలుగు పండితులు అయిన ప్రిన్సిపల్ రాములు, మరియు అశోక్, రమేష్, బుజ్జమ్మ లను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు యం.ఎ. ఖాదర్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి

**- నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు మొహీద్ పటేల్**



**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 09 :** నారాయణఖేడ్ పట్టణంలోని ముస్లిం శ్మశానవాటికలో సమస్యలను నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు, న్యాయవాది మొహీద్ పటేల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్మశానవాటికలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ల చుట్టూ కంచ లేకపోవడం వల్ల ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శ్మశానవాటిక ప్రధాన గేటు వద్దే ట్రాన్స్‌ఫార్మర్ ఉండి కూడా, విద్యుత్ శాఖ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి శ్మశానవాటిక ట్రాన్స్‌ఫార్మర్‌ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అలరించిన అలనాటి సినీ సంగీత విభావరి





**వెలుతురు, హైదరాబాద్ సెప్టెంబర్ 09 :**
కాకినాడ మ్యూజికల్ గ్రూపు ఆధ్వర్యంలో బాలివుడ్ అలనాటి హిందీ, తెలు గు, సినీ సంగీత విభావరి సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాల యంలో నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా ప్రముఖ శాస్త్ర వేత్త డాక్టర్ ప్రకాష్ చౌహాన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ..1996లో కాకి నాడ మ్యూజిక్ అకాడమీ స్థాపించి అనేకమంది గాయని, గాయకుల ను ప్రోత్సహించడం సంతోషదయకమన్నారు. సాంస్కృతిక వారస త్వంతో పాటు జాతీయ సమైక్యత ప్రోత్సహించడానికి కృషి చేస్తున్న సంస్థ వ్యవస్థాపకుడు జి.ఎస్.జె. కుమార్ అభినందించారు. అనం తరం డాక్టర్ ప్రకాష్ చౌహాన్ దంప తులను ఘనంగా సన్మానించారు. సభకు ముందు అంతర్జాతీయ గాయకుడు ఎండీ. ఉస్మాన్ , ఎండీ. ఒమర్ బి. వెంకన్న బాబు, సినీ నే పథ్య గాయని బి. శారద సాయి, హెచ్‌విఎస్ రామ లక్ష్మి, సినీ ప్లేబ్యా క్ సింగర్ జి. ఇందునయన, ఎవి అశ్మిత రెడ్డి, సర్ణ్యక్షిత ఆలపించిన సినీ గీతాలు అలరించాయి. స్వర కిన్నెర డాక్టర్ సిహెచ్ త్రినాథరావు అధ్యక్షతన నిర్వ హించిన కార్యక్ర మంలో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి .ఉమాదేవి, శాస్త్రవేత్త డాక్టర్ వైవిఎన్ కృష్ణ మూర్తి డి.శాంతన్ కుమార్, సైకాలజిస్ట్ జాన్ హేమంత్ కుమార్ , సినీ నేపథ్య గాయకుడు డాక్టర్ రామా చారి కోమాండూరి, నంది అవార్డు గ్రహీత వి నోద్ బాబు, ప్రముఖ రచయిత్రి కామ రాజుగడ్డ వాసవ దత్త రమణ తదితరులు పాల్గొన్నారు.

## నేపాల్‌లో ఆందోళనలు తీవ్రం

**- మంత్రి బిష్ణుప్రసాద్‌ను తరిమికొట్టిన జనం**

**- మాజీప్రధాని ఇంటికి నిప్పపెట్టడంతో సతీమణి సజీవ దహనం**



**ఖాట్మండ్,సెప్టెంబర్9( వెలుతురు):**
సోషల్ మీడియా బ్యాన్‌తో నేపాల్‌లో ఆందోళనలు ఎగిసిపడుతున్నాయి. జెన్ జెడ్ యువత ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. సోమవారం భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో 19 మంది మరణించడం అగ్నికి ఆజ్యం పోసినట్లు- అయింది. ఆందోళనకారులు ప్రధాని కేపీ శర్మ ఓలి నివాసంతో పాటు- అధ్యక్ష, సుప్రీంకోర్టు, పార్లమెంట్ భవనాలపై దాడి చేసి, నిప్పటించారు. ఇదిలా ఉంటే, నేపాల్ రాజధాని ఖాట్మాండులో ఆందోళనలు తీవ్రంగా ఉన్నాయి. ఆర్థిక మంత్రి బిష్ణు ప్రసాద్ పౌడెల్ (65) ఖాట్మాండు వీధుల్లో ఉరికించి కొట్టారు. మాజీ ప్రధాని ఝలనాథ్ ఖనాల్ ఇంటికి ఆందోళనకారులు నిప్పటించారు. ఇంటిలో ఉన్న ఆయన భార్య కాలిన గాయాలతో మరణించారు. మాజీ ప్రధాని భార్య రాజ్యలక్ష్మీ చిత్రాకార్ మంగళవారం సజీవదహనం అయ్యారని పలు రిపోర్టులు చెబుతున్నాయి. నిరసనకారులు ఆమెను తన ఇంట్లో బంధించిన ఇంటికి నిప్పటించారు. ఈ సంఘటన రాజధాని ఖాట్మాండులోని డల్లు ప్రాంతంలో జరిగింది. చిత్రకర్‌ను కీర్తిపూర్ బర్న్ ఆస్పత్రికి తరలించారు. ఆమె చికిత్స పొందుతూ మరణించారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**- తెలుగింటి వెలుగు రేఖ కాళోజి**

**- జాగో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులుపి.రాములు నేత**

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**
జాగో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు నినాదం ఎవరిదైనా కావచ్చు దాని వెనకాల మన ప్రయోజనం ఉన్నదో లేదో చూసి నినాదించాలని సమాజానికి తెలిపిన ఆధునిక కవి కళోజి నారాయణరావు అని జాగో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు పి.రాములు నేత అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం లో ఏర్పాటు చేసిన ఆధునిక కవి స్వాతంత్ర సమరయోధులు కాళోజి నారాయణరావు జన్మదినం వేడుకలలో వారు పాల్గొన్నారు. అనంతరం ఆధునిక కవి స్వాతంత్ర సమరయోధులు కాళోజి నారాయణరావు గురించి వారు మాట్లాడుతూ...కళ్ళోజి నారాయణరావు ఒక గొప్ప ఆధునిక కవి స్వాతంత్ర సమరయోధులు అని అన్నారు. వాస్తవానికి వారి కవిత్వాలు ఎందరో ప్రజలను చైతన్యం చేసే విధంగా, ఎందరికో జ్ఞానోదయం అయ్యే విధంగా ఉండేవి అన్నారు. వారి కవిత్వాలు నినాదం ఎవరిదైనా కావచ్చు దాని వెనకాల మన ప్రయోజనం చూసుకొని నినాదించండి, అదేవిధంగా ఒక సిరా చుక్క లక్ష మెదడులను కదిలిస్తుంది, ప్రాంతీయతరుడు మోసం చేస్తే పొలిమేరల దాకా తరిమి వేద్దాం... ప్రాంతీయుడు మోసం చేస్తే



ప్రాంతంలోనే పాతివేద్దామని తన చిన్న చిన్న కవిత్వాలు ద్వారా సమాజాన్ని ఎంతో చైతన్యం చేసిన ఘనత వారికే సొంతమని వారి గురించి మాట్లాడారు. కార్యక్రమంలో జహీరాబాద్ మునిసిపల్ కమిషనర్ సుభాష్ రావు దేశ్ముఖ్, సుధీర్ బండారి, శ్రీకాంత్ రెడ్డి, బండి మోహన్, రాకేష్, పురపాలక సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గా నియమితులైన ఆత్మకూర్ క్రాంతి కిరణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కొండ్రు పురుషోత్తం.



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గా నియమితులైన ఆత్మకూర్ క్రాంతి కిరణ్ గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొండ్రు పురుషోత్తం. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్ మాట్లాడుతూ రానున్న రోజులలో తెలంగాణలోని దళితుల పక్షాన అన్ని సమస్యలపై పోరాడి ప్రభుత్వం దృష్టికి చేరే విధంగా మనమందరం కలిసి పనిచేయాలని వారు కోరారు.

# బీసీల రాజకీయాధికారమే లక్ష్యం

**- శేరిలింగంపల్లి నుండి బహుజన ఉద్యమానికి నాంది**

**- బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ సమావేశం**

**- నేతలందరి ఏకమత్య పిలుపు.**



**మెదక్ బ్యూరో వెలుతురు సెప్టెంబర్ 09:**
హైదరాబాద్ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణన్న కుమారుడు డా. అరుణ్ కుమార్, జాతీయ యువ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు, ఏఐసీసీ నేషనల్ జనరల్ సెక్రటరీ అంబర్‌పేట్ శ్రీనివాస్ యాదవ్, మాదాపూర్ కార్పొరేటర్, కాంటెస్ట్ ఎమ్మెల్యే జగదీష్ గౌడ్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ టైగర్ నాగేందర్ యాదవ్,



తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తదితరులు హాజరై ప్రసంగించారు.
సమావేశం నీరుషా బ్యాంకెట్ హాల్ (రత్నాదీప్ సూపర్ మార్కెట్, పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద) లో ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైంది.

**ఎజెండా - బీసీలకు రాజకీయ అధికారం**

సమావేశంలో ప్రధాన ఎజెండాగా "బీసీలకు రాజకీయ అధికారం – మనమేంతో మనకంత" అనే నినాదం ప్రతిధ్వనించింది.
బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలతో కలిసి బహుజన జేఏసీ ఏర్పాటు చేసి ఉద్యమాన్ని బలపర్చాలని పిలుపు వచ్చింది.
సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, వైద్య రంగాల్లో బీసీలకు న్యాయం జరగాలని అన్ని వర్గాల నేతలు ఒకే స్వరంతో డిమాండ్ చేశారు.
"మన ఓట్లు మనం వేసుకుంటేనే రాజ్యాధికారం మనదే" అనే సందేశం ప్రతి ప్రసంగంలో వినిపించింది.

**- భేరి రామచంద్ర యాదవ్ (అధ్యక్షుడు)**

"బీసీలకు చైతన్యం వచ్చింది. కానీ ఐకమత్యం లేక జెండాలు మోసి, నినాదాలు పలుకుతూ బానిసలుగా మిగిలిపోతున్నాం. మనం ఏకమై మన అభ్యర్థులను గెలిపిస్తే రాజ్యాధికారం మనదే అవుతుంది. అధికారం కోసం అడుగుతుంటే ఎప్పటికీ మిగతావారు ఇవ్వరు, కాబట్టి పోరాడి సాధించుకోవాలి" అని పిలుపునిచ్చారు.

**- ఆర్కే సాయన్న ముదిరాజ్**

ప్రతి ఒక్క అతిథికి స్వాగతం పలికిన ఆయన, బీసీలకు జరిగే అన్యాయాన్ని ఎదిరించేందుకు సంఘాలు ఒకే వేదికపైకి రావాలని పిలుపునిచ్చారు.

**- అంబర్‌పేట్ శ్రీనివాస్ యాదవ్ (ఏఐసీసీ జనరల్ సెక్రటరీ)**

"లోకల్ బాడీలలో 50% స్థానాలు గెలుచుకునే శక్తి మన బీసీలకు ఉంది. అభివృద్ధి చెందిన కులాలు ముందుండి బాధ్యత తీసుకోవాలి. అగ్రవర్ణాలు ఉపయోగించే రాజకీయ వ్యూహాలను మనం కూడా అనుసరించి విజయాన్ని సాధించాలి" అని సూచించారు.

**- డా. అరుణ్ కుమార్**

"బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు పేదరికంలో మగ్గుతుంటే, అగ్రవర్ణాలు అధికారాన్ని పట్టు పట్టుకొని సుఖవంతమైన జీవనం గడుపుతున్నారు. మన ఓట్లు మనం వేసుకుని గ్రామం నుండి పార్లమెంట్ దాకా అధికారం సాధించాలి. విద్యా, ఆరోగ్య సౌకర్యాలు లేని కారణంగా వెనుకబడిన బీసీల పరిస్థితి మారాలంటే రాజకీయ అధికారం తప్పనిసరి" అని వ్యాఖ్యానించారు.

**- డా. ప్రవీణ్ కుమార్**

యువత, మహిళలు ఉద్యమంలో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. "మన గ్రామస్థాయిలో విద్యా సౌకర్యాలు లేకపోవడం దారుణం. ఆకలి, నిరుద్యోగం, ఆత్మహత్యలు మన బహుజన వర్గాలను వెంటాడుతున్నాయి. దీనికి పరిష్కారం రాజకీయాధికారమే" అని ఆయన తెలిపారు.

**- నాగేందర్ యాదవ్ (కార్పొరేటర్, శేరిలింగంపల్లి)**

"మన ఐకమత్యం లేకపోవడమే మన లోపం. బంగారు పళ్లెంలో పెట్టి అధికారాన్ని అగ్రవర్ణాలకు ఇస్తున్నాం. ఇకనైనా బీసీలు పార్టీలకతీతంగా ఏకం కావాలి" అని అన్నారు.

**- జగదీష్ గౌడ్ (కాంటెస్ట్ ఎమ్మెల్యే, మాదాపూర్ కార్పొరేటర్)**

"బీసీలు విడిపోయి, వేర్వేరు పార్టీలలో ఉన్నందువల్లే అధికారానికి దూరమవుతున్నారు. ఇకపై ఏకతాటిపైకి వచ్చి ఉద్యమ రూపంలో పోరాటం చేయాలి. శేరిలింగంపల్లి నుంచే ఈ ఉద్యమానికి నాంది పలుకుదాం" అని పిలుపునిచ్చారు.
సీనియర్ జర్నలిస్ట్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శివ గౌడ్.
కులవృత్తులకు ప్రొటెక్షన్ యాక్ట్,కులవృతులకు ఆర్థిక సహాయం ,చట్టసభల్లో రిజర్వేషన్ అవసరం : సీనియర్ జర్నలిస్ట్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శివ గౌడ్.

**ఐకమత్యం, ఉద్యమమే మార్గం**

నాయకులు, కార్యకర్తలందరూ "అధికారమే మాస్టర్ కీ" అని నినదిస్తూ బీసీ జేఏసీ ఏర్పాటుకు అంగీకారం తెలిపారు. "బీసీలు ఏకం అయితే ఎవరూ ఆపలేరు, మన ఓట్లతో మనమే గెలవాలి" అన్న సందేశం గట్టిగా వినిపించింది.
పాల్గొన్నవారు ఈ సమావేశంలో ఒంగోలు శ్రీనివాస్ యాదవ్, సీనియర్జర్నలిస్ట్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రవి యాదవ్, మహిపాల్ యాదవ్, శంకర్ యాదవ్, ముకుంద్, గోపాలకృష్ణ, మహేంద్ర, అనేక మంది పెద్దలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొన్నారు. లలితరాణి, విజయలక్ష్మి, సంగమ్మా వంటి మహిళా నాయకులు కూడా ఐకమత్యానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశం ద్వారా బీసీల రాజకీయ ఉద్యమానికి కొత్త ఊపిరి లభించింది. శేరిలింగంపల్లిలో నుంచి మొదలైన ఈ పిలుపు, రాష్ట్రవ్యాప్తంగా బీసీలను ఏకం చేసే దిశగా నడవనుంది. "మన ఓట్లు మనం వేసుకొని – రాజ్యాధికారమే లక్ష్యం" అనే నినాదంతో బహుజన ఉద్యమానికి నాంది పలికిన ఈ సభ, బీసీల ఐకమత్యానికి చరిత్రాత్మక ఘట్టంగా నిలిచింది.

## మునిపల్లి మండలం లింగంపల్లిలో కూలిన గురుకుల పాఠశాల భవనం

**- ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులకు గాయాలు....**

**- మెరుగైన చికిత్స నిమిత్తం ఇద్దరిని జిల్లా ఆసుపత్రికి తరలింపు...**

**- గాయపడిన విద్యార్థులను పరామర్శించిన జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు...**

**- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్...**









**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:**
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లింగంపల్లి బాలుర గురుకులంలో డార్మెంటరీ భవనం కుప్పకూలింది. భవనం కూలిన సమయంలో అక్కడ విద్యార్థులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మధ్యాహ్న భోజనం కోసం గంట మోగడంతో విద్యార్థులు డార్మెటరీలో ప్లేట్లు తెచ్చుకునేందుకు వెళ్లిన ముగ్గురు విద్యార్థులు గాయపడ్డారు. 40 ఏళ్లకు పైబడిన భవనం కావడం ఇటీవల భారీ వర్షాలు కురవడంతో మధ్యాహ్నం పూట డార్మెటరీ గోడ పడడంతో స్లాబు కుప్ప కూలింది. గాయపడిన ముగ్గురు విద్యార్థులను జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటన విషయం తెలుసుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించడంతో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్ గురుకులాన్ని సందర్శించారు. ప్రమాద ఘటన వివరాలను ప్రిన్సిపల్ వార్డెన్ ను అడిగి తెలుసుకున్నారు. జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు గురుకులంతో పాటు జహీరాబాద్ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారు. ఇద్దరు విద్యార్థులు స్వల్పంగా గాయపడ్డారని.. తీవ్రంగా గాయపడిన విద్యార్థిని సంగారెడ్డి లోని జిల్లా ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. నాలుగున్నర దశాబ్దాలకు పైగా పురాతనమైన లింగంపల్లి గురుకులాన్ని కొత్త భవనంగా నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. పిల్లలు లేని సమయంలో కుప్పకూలడంతో ప్రాణాపాయం తప్పిందని అదే రాత్రిపూట కుప్పకూలితే పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

# విద్య రంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం సకల సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా





కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండలం కాజీపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు పట్టిక, మధ్యాహ్న భోజనం నాణ్యత, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య రంగా అభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, బిల్లుల చెల్లింపులు సులభతరం అవుతాయని తెలిపారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అంగన్వాడి పరిధిలో గర్భిణులు, బాలింతలు, పిల్లల సంక్షేమం కొరకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని సకాలంలో లబ్ధిదారులకు అందించాలని తెలిపారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోపం ఉన్న పిల్లలను గుర్తించి సాధారణ స్థితికి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు, వంటశాల, వంట సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. 6వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్య అందించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేందుకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించి, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్మిస్తున్న ఇంటర్మీడియట్ అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం వైద్య సేవలను వేగంగా, మరింత మెరుగ్గా అందించేందుకు ప్రభుత్వం ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలందరూ సురక్షితంగా ఉన్నారు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9**

జిల్లాలోని హాజీపూర్ మండలం చందనాపూర్ లో గల తెలంగాణ రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులందరూ సురక్షితంగా ఉన్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత ఒక ప్రకటనలో తెలిపారు. దోమల నివారణలో భాగంగా పాఠశాల తరగతి గదులలో పిచికారి చేసిన దోమల మందు కారణంగా పాఠశాలలో 6, 7, 8 తరగతులు చదువుతున్న కొంతమంది విద్యార్థులకు అలెర్జీ వచ్చిందని, వారిని సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించి మంగళవారం రోజున ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేయడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న పిల్లల వైద్య నిపుణులతో మాట్లాడి పిల్లలకు వైద్య సేవలు అందించడం జరిగిందని, వారిలో ఒక విద్యార్థికి కళ్ళలో మంటలు ఉన్నందున చికిత్స అందించడం జరిగిందని, ప్రస్తుతం పిల్లలందరి ఆరోగ్యం సురక్షితంగా ఉందని తెలిపారు.

## అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9**



జిల్లాలోని అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల



సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, బెల్లంపల్లి సబ్-కలెక్టర్ మనోజ్ లతో కలిసి తహశిల్దార్లు, పోలీసు శాఖ అధికారులు, అటవీ రేంజ్ అధికారులతో అటవీ భూముల ఆక్రమణల నిరోధంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీసు, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని, అటవీ చట్టాలను ఉల్లంఘించి అటవీ భూముల ఆక్రమణ పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆక్రమణకు పాల్పడిన వారు ఎవరైనా సహించేది లేదని తెలిపారు. జిల్లాలోని గ్రామాలలో ఆక్రమణ గురైన అటవీ భూమికి సంబంధించి ఆక్రమణకు పాల్పడిన వ్యక్తులకు చట్ట పరంగా నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో ఆయా గ్రామాలలో ఆక్రమిత వ్యక్తుల సమక్షంలో సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, సి.ఐ.లు, లక్షెట్టిపేట తహశిల్దార్ దిలీప్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11న మినీ జాబ్ మేళా


**- జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9**

జిల్లాలోని నిరుద్యోగ యువతకు జిల్లా కేంద్రంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 11వ తేదీన ఉదయం 10:30 గంటలకు మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. హెటెరో కంపెనీ- హైదరాబాద్ సంస్థలో హైదరాబాద్ ప్రాంతంలో 40 జూనియర్ ఆఫీసర్ (స్త్రీలు/పురుషులు), 100 జూనియర్ కెమిస్ట్/ ట్రైనీ - ప్రొడక్షన్ (పురుషులు), 60 జూనియర్ ఇంజనీర్ / ట్రైనీ - ఇంజనీరింగ్/మెయింటెనెన్స్ (పురుషులు) పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. 18- 25 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండి సరైన విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశం కల్పించడం జరుగుతుందని, ఇతర వివరాలకు 9059888389, 7702284181, 9110368501 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు. అభ్యర్థులు తమ రెజ్యూమ్, విద్యారత సర్టిఫికెట్ల నిజప్రతులతో పాటు ఒక జత నకలు ప్రతులతో మినీ జాబ్ మేళాకు సకాలంలో హాజరు కావాలని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఈ నెల13 న జాతీయ మెగా లోక్ అదాలత్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9**



రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జా(ఐపీఎస్) డిఐజి, మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య ఆదేశాలతో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ముందస్తు సమాచారం తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈనెల 13న జాతీయ మెగా లోక్ అదాలథ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని కక్షి దారులందరూ సద్వినియోగం చేసుకోగలరని .చిన్న చిన్న కేసులకు కోర్టు ల వెంబడి తిరుగుతూ తమ విలువైన సమయాన్ని డబ్బులు వృధా చేసుకోకూడదు .ఒకరినొకరు అర్థం చేసుకొని కక్షిదారులందరూ ఈ మెగా లోక్ అదాలత్ నూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు

# తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వని "కాళోజీ"

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9**



తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వనిగా కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీ చిరస్మరణీయులని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలకు హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు



అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం ప్రతిధ్వనిగా కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీ సుపరిచితులని అన్నారు. తెలంగాణ వైతాళికుడిగా జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా జీవించాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కాళోజీ జయంతి రోజున తెలంగాణ భాషా దినోత్సవంగా కాళోజి సేవలను భావితరాలకు తెలిసేలా వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ ఆకాంక్ష అని, విద్యార్థి దశలోనే నిజాం ఎదిరించి తెలంగాణలో విద్యా వ్యాప్తికి కృషి చేశారని తెలిపారు. తన రచనలతో ప్రజలను చైతన్య పరుస్తూ ఆదర్శంగా నిలిచారని అన్నారు. మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి వెల్లువెత్తిన దరఖాస్తులు

**హైదరాబాద్,సెప్టెంబర్ 9( వెలుతురు):**

ప్రజాభవన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఎం ప్రజావాణి కార్యక్రమంలో మంగళవారం 311 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో గృహ సంబంధిత దరఖాస్తులు 85, పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 76 దరఖాస్తులు, రెవెన్యూ శాఖ కు సంబంధించి 50 దరఖాస్తు లు వచ్చాయి. ప్రవాసి ప్రజావాణి లో మూడు వినతి పత్రాలు సమర్పించారు. ఇతర శాఖలకు సంబంధించి 97 దరఖాస్తు లు వచ్చాయని ప్రజావాణి అధికారులు తెలిపారు.

## హవాలా మార్గంలో నైజీరాయాకు డబ్బు

**- ఈగిల్ దాడుల్లో 3కోట్ల పైచిలుకు డబ్బు స్వాధీనం**

**హైదరాబాద్,సెప్టెంబర్ 9( వెలుతురు):**

పలు రాష్ట్రాల్లో తెలంగాణా ఈగల్ టీం స్పెషల్ ఆపరేషన్ చేపట్టింది. ముంబై, ఢిల్లీ, రాజస్థాన్, అహ్మదాబాద్, పుణె, హైదరాబాద్, గోవా ప్రాంతాల్లో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి నైజీరియా సహా ఇతర దేశాలకు హవాలా ద్వారా నగదు పంపేందుకు సహకరిస్తున్న 20మందిని అరెస్ట్ చేసింది. నిందితులు మనీ లాండరింగ్ కు పాల్పడుతూ విదేశాల్లో ఉన్న డ్రగ్ డాన్లకు సహకరిస్తున్నట్లు- తేల్చారు. వీరంతా డ్రగ్స్ విక్రయాల ద్వారా వచ్చిన సొమ్మును నైజీరియా తరలిస్తున్నట్లు- గుర్తించారు. 20 మంది నిందితుల నుంచి ఇప్పటి వరకూ రూ. 3 కోట్ల 84 వేల హవాల డబ్బును స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. హైదరాబాద్ లో డ్రగ్స్ ను అరికట్టడానికి తెలంగాణ ప్రభుత్వం ఈగల్ టీ-ంను ఏర్పాటు- చేసిన సంగతి తెలిసిందే. ఇటీ-వల హైదరాబాద్ కేంద్రంగా ఫార్మా ముసుగులో పలు కంపెనీల్లో పెద్ద ఎత్తున డ్రగ్స్ తయారీ చేస్తున్న ముఠాను పోలీసులు ఛేధించారు. ఇక్కడ డ్రగ్స్ తయారు చేసి పలు రాష్ట్రాలు, దేశాలకు సరఫరా చేస్తున్నట్లు- తేల్చారు.

## కాంగ్రెస్ పార్టీ ఏమి సాధించారని బీసీల విజయోత్సవ సభలు

### బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి నరెడ్ల శ్రీనివాస్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9**

బీసీల కొరకు కాంగ్రెస్ పార్టీ ఏమి సాధించిందని ఈనెల15న కామారెడ్డిలో బీసీల విజయోత్సవ సభను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి స్థానిక సంస్థల ఎన్నికల తో పాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించి ఇన్ని రోజులు కాలయాపన చేస్తూ కోర్టుల్లో నిలబడని జీవోలు ఇచ్చి, ఎవరైనా కోర్టుకు వెళితే ఉత్తర్వులు కొట్టి వేయడం ఖాయమని తెలిసి కూడా మరోసారి బీసీలను మోసగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధంగా,



రాజ్యాంగబద్ధంగా విద్య, ఉద్యోగాల్లో కల్పించిన తర్వాతనే విజయోత్సవ సభ నిర్వహిస్తే బాగుంటుందని కానీ బీసీ లను మభ్య పెట్టేందుకు మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మరోసారి కొత్త డ్రామాలు ఆడుతుందని ఆయన విమర్శించారు.. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే సుప్రీంకోర్టు విధించిన 50% సీలింగ్ ప్రకారం పార్లమెంట్లో చట్ట సవరణ చేయవలసి ఉంటుంది కానీ కాంగ్రెస్ పార్టీ ఆ వైపుగా ప్రయత్నాలు చేయకుండా అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయకుండా రాష్ట్రంలో హడావుడి చేసి జీవోల పేరుతో, పంచాయతీరాజ్ చట్ట సవరణతో ముందుకు వెళ్తే జరిగేది శూన్యమని బీసీలను మభ్య పెట్టేందుకు, మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అమలుకు యోగ్యం కానీ చర్యలు తీసుకుంటూ బీసీలకు ఏదో మేలు చేసినట్లుగా ప్రచారం చేసుకుంటుందని మరి నరెడ్ల శ్రీనివాస్ విమర్శించారు. ఈ సమావేశంలో బీసీ సమాజ్ జిల్లా నాయకులు బొల్లిశెట్టి లక్ష్మణ్, ఎదునూరి రమేష్, మంచర్ల సదానందం, ఆకుతోట పద్మదేవి, బీసీ సమాజ్ సీనియర్ నాయకులు పెద్దపల్లి సూరయ్య, గందే శ్రీ తిరుపతి, గుమ్మల సుదర్శన, కొండు రాజు, చెవుల సురేష్, బొట్ల లక్ష్మీనారాయణ, పెద్దపల్లి భీమయ్యలు తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలిలో 600 గజాల కబ్జా స్థలం స్వాధీనం

**- హైడ్రా ఆపరేషన్‌లో పార్క్ స్థలానికి రక్షణ**

**హైదరాబాద్,సెప్టెంబర్ 9( వెలుతురు):**

హైడ్రా ఏర్పాటైన నుంచి హైదరాబాద్ లో ప్రభుత్వ ఆస్తులను సంరక్షిస్తోంది. కబ్జాకు గురైన కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుంచి రక్షిస్తోంది. గచ్చిబౌలిలో రూ.11 కోట్ల విలువైన 600 గజాల స్థలాన్ని కబ్జాదారుల నుంచి సెప్టెంబర్ 9న కాపాడినట్లు- హైడ్రా ప్రకటించింది. తెలంగాణ సెక్రటేరియట్ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ-కి చెందిన 24 ఎకరాల లే అవుట్‌లో పార్కుల కోసం కేటాయించిన స్థలాన్ని అక్రమంగా అమ్మారని హైడ్రాకు ఫిర్యాదు వచ్చింది. ఫిర్యాదుపై క్షేత్ర స్థాయిలో పరిశీలించిన హైడ్రా ఆక్రమణలను తొలగించి పార్కు స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు- చేసింది. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు- చేసి పార్కు స్థలాలుగా గుర్తించింది. అక్రమంగా అమ్మకాలు, కొనుగోళ్లు జరిపిన వారిపై విచారణ మొదలు పెట్టింది. ఎవరు అమ్మారు, ఎవరు కొనుగోలు చేశారనే దానిపై దానిపై దర్యాప్తు చేస్తోంది. ఇంకా ఎన్ని స్థలాలు అక్రమంగా అమ్మినారో గుర్తించి కేసులు నమోదు చేయనుంది హైడ్రా. ఇటీ-వలే ఆగస్టు 25న జూబ్లీహిల్స్ లో వంద కోట్ల విలువ చేసే భూమిని హైడ్రా కాపాడింది. జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ-కి ప్రజావసరాల కోసం ఉద్దేశించిన భూమి 20 ఏళ్లుగా కబ్జాకు గురైందని ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపిన హైడ్రా అక్రమ నిర్మాణాలను తొలగించింది. మొత్తం వంద కోట్ల రూపాయల విలువైన 2 వేల గజాల స్థలాన్ని కాపాడారు హైడ్రా అధికారులు.

## ముదిరాజులు రేవంత్ రెడ్డి కి సపోర్టుగా నిలిచాం, ముఖ్యమంత్రి చేశాం.

**- ముదిరాజులను బీసీ ఏ లో చేర్చాలి**

**- ముదిరాజ్ నేతలు**



**చేవెళ్ల వెలుతురు సెప్టెంబర్ 09:** చేవెళ్లలో పండగ సాయన్న విగ్రహం దగ్గర మంగళవారం రోజున ముదిరాజ్ నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ తెలంగాణ రెండవ సీఎం అయినటువంటి ఎనుముల రేవంత్ రెడ్డి కి గత ఎన్నికల్లో ముదిరాజులు అండగా నిలిస్తే, నేడు ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్నారని తెలిపారు. మా




ముదిరాజ్ బిడ్డలను కాదనుకొని మిమ్మల్ని గెలిపించుకున్నాం ఇట్టి విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గ్రహించి, కామారెడ్డిలో చేసినటువంటి వాగ్దానం ను విస్మరించవద్దన్నారు. మేనిఫెస్టో ను అనుసరించి ముదిరాజులకు బీసీ ఏ వాగ్దానాన్ని ఇంప్లిమెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు మీరు 80,000 ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు అందులో ఏ ఒక్కటి కూడా ముదిరాజు బిడ్డలు పొందలేక పోయారనీ, ఎందుకంటే మాకు రిజర్వేషన్ లేకపోవడమేనన్నారు . ఉద్యోగాల నోటిఫికే షన్ ,అలాగే స్థానిక ఎన్నికలు జరగకముందే మీరు బిసి ఏ ను ఇంప్లిమెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మీరు చేసినటువంటి తప్పుడు లెక్కల ప్రకారం కాకుండా మా 50 లక్షల ముదిరాజుల తరఫున ఇది మా యొక్క హృదయ పూర్వక డిమాండ్ ను గుర్తించాలన్నారు. లేనియెడల ఈ నెలలో కొడంగల్ వరకు పాదయాత్ర చేస్తామని , అలాంటి శ్రమ మాకు కల్పించవద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే వరుణ్ తేజ్ ముదిరాజు ఎన్నో కష్టనష్టాలకు వచ్చి ముదిరాజులకు జరుగుతున్న అన్యాయాన్ని చిత్ర రూపకంగా సినిమా తీయడం జరిగిందనీ, కొన్ని ఆర్థిక సమస్యల కారణంగా రిలీజ్ చేయలేకపోయారన్నారు. ప్రస్తుతం 33 జిల్లాలలో సినిమా రిలీజ్ కి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ముదిరాజుల సమస్యనే కాదు బహుజన అందరికి కూడా జరుగుతున్న అన్యాయాన్ని ఈ సినిమాలో అద్భుతంగా చూపెట్టారని, కాబట్టి మనమందరం కూడా ఈ యొక్క సినిమా రిలీజ్ కు మన వంతు ప్రయత్నంగా ముందుకు తీసుకు వెళ్లడానికి ప్రతి ఒక్కరు తగిన సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో అంతారం మాణిక్యం అంతారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యమ కళాకారుడు నర్సింలు అలాగే వెంకటేష్ ఇతర పెద్దలు పాల్గొనడం జరిగింది

## 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**- ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు**

**హైదరాబాద్,సెప్టెంబర్ 9( వెలుతురు):** ఈ నెల 17వ తేదీన నిర్వహించే తెలంగాణా ప్రజాపాలన దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు- చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్లపై మంగళవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవీ గుప్తా, డీజీపీ డా. జితేందర్, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సీవీ ఆనంద్, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ శివధర్ రెడ్డి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సి.ఎస్. రామకృష్ణారావు మాట్లాడుతూ, ఈనెల 17 తేదీన ఉదయం గన్‌పార్క్ లోని అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో జరిగే ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొంటారని వివరించారు. గన్÷-పార్క్ వద్ద జరిగే కార్యక్రమానికి జీ.హెచ్.ఎం.సి కమీషనర్ నోడల్ అధికారిగా ఉంటారని, గన్÷-పార్క్ కు ఫ్లోరల్ డెకరేషన్ తో పాటు-, షామియానా తదితర ఏర్పాట్లు- చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా నగరంలోని అని ప్రధాన కార్యాలయాలు, విగ్రహాలు, పర్యాటక ప్రదేశాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అన్నారు. పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించే సమావేశానికి తగు ఏర్పాట్లను చేపట్టాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా జరిగేలా చూడాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు- తగు తాగునీరు, శానిటేషన్ ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు- చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వీవీఐపీలతో పాటు- ప్రజాప్రతిధులందరికీ ఆహ్వాన పత్రికలను అందచేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, మున్సిపల్ శాఖ కార్యదర్శి ఇలంబర్తి, ప్రోటోకాల్ శాఖ డైరెక్టర్ శివలింగయ్య, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక, ఎస్.పి.డీసీ.ఎల్ ఎండి ముష్రారఫ్, జలమండలి ఎండి అశోక్ రెడ్డి తదితర అధికారులు హాజరయ్యారు.

## హిమాచల్ వరద ప్రాంతాల్లో ప్రధాని ఏరియల్ సర్వే

**- తోణ సాయంగా 1500 కోట్లు ప్రకటించిన ప్రధాని**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9( వెలుతురు):**



భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్ కు తక్షణ సాయం కింద ప్రధాని మోదీ రూ.1500 కోట్ల సాయం ప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు. హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే అనంతరం ప్రధాని మోదీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు, గవర్నర్ శివప్రతాప్ శుక్లా తదితరులతో సమావేశమయ్యారు. సహాయక, పునరావాస చర్యలను సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను పరామర్శించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటామని.. వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం, రాష్ట్ర యంత్రాంగం సేవలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. వరద నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్ లో పర్యటించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర బృందాల నివేదికలతో రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన విజ్ఞప్తుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని మోదీ తెలిపారు. అనంతరం పంజాబ్‌లో పర్యటించారు.

## షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9** జిల్లాలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, డి.సి.పి. ఎ. భాస్కర్, బెల్లంపల్లి సబ్-కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,



షెడ్యూల్డ్ కులములు అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వెనుకబడిన అభివృద్ధి అధికారి పురుషోత్తం లతో కలిసి పోలీస్, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులు, ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులతో అట్రాసిటీ కేసులు, పరిష్కారం, బాధితులకు న్యాయం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న ఎస్.సి., ఎస్.టి. సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీసు శాఖ పరిధిలోని అట్రాసిటీ కేసులు కార్యచరణ ప్రకారంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. అట్రాసిటీ కేసులలో మహిళా బాధితులకు సంబంధించి అందించవలసిన పరిహారం, ఇతర బాధితులకు అందించవలసిన పరిహారం వివరాలు అందించినట్లయితే రాష్ట్ర కమిటీకి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. అట్రాసిటీ బాధితులలో పిల్లలు ఉన్నట్లయితే షెడ్యూల్డ్ కులములకు చెందిన వారికి గురుకులాలలో, షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారికి ఆశ్రమ పాఠశాలలలో విద్య అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అట్రాసిటీ కేసులలో బాధితులు కుల ధృవీకరణ పత్రాల జారీలో ప్రక్రియ వేగవంతం చేసే విధంగా రాజస్వ మండల అధికారులు చర్యలు తీసుకొని వారి పరిధిలోని తహశిల్దార్లకు తగు సూచనలు చేయాలని తెలిపారు. అట్రాసిటీ కేసులలో తప్పుడు కేసులు నమోదు చేసిన వాటి వివరాలను స్పష్టంగా రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులలో ఫిర్యాదుదారులు చేసిన ఫిర్యాదులో వివరాలు సక్రమంగా ఉన్నట్లయితే సమగ్ర విచారణ జరిపి చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి.ల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపులో అట్రాసిటీ కేసులలో హత్య, అత్యాచారం సంబంధిత వాటిలో బాధితులకు ప్రాధాన్యత ఇస్తూ వారి స్థానికత ఆధారంగా కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర కాలగర్భంలో కలిసి పోతున్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ

- తెలంగాణ పేరు చెప్పి ప్రజలను వంచించి మోసం చేసి ప్రజాధనం వృధా చేశారు
- పలానా ప్రాజెక్టు కట్టాం అని బిఆర్ఎస్ పార్టీ చెప్తుందా?
- కాళేశ్వరం ఇంజనీరు ఎవరో బిఆర్ఎస్ చెప్పాలి?
- బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది
- బిఆర్ఎస్ పార్టీ ఔట్ డేట్ పార్టీ
- కేసీఆర్ ఎవరి సైడ్ ఉంటాడో తెలవదు?
- 2009 లో వైఎస్ఆర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు తుమ్మెడిహట్టి వద్ద నిర్మాణం చేశారు
- సహజంగా గోదావరి నీళ్లు తీసుకుంటుంటే కాళేశ్వరం నీళ్లు ఎలా అవుతాయి
- చేవెళ్ల ను ఎడారి ప్రాంతంగా మార్చాలని చూసింది మీరు కాదా!
- కొండపోచమ్మ నుండి నీరు హైదరాబాద్ తీసుకొని రావాలి అని గత ప్రభుత్వం ఆలోచన చేసింది
- అద్దంకి దయాకర్ ఏమ్మెల్సీ




**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 09:** పెరుగుతున్న హైదరాబాద్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నేరుగా మల్లన్న సాగర్ నుండి తక్కువ ఖర్చుతో నీరు తీసుకొని రావాలి అని మా ప్రభుత్వం భావించింది కాంగ్రెస్ పార్టీ కట్టిన ప్రాజెక్టు నుండి కేసీఆర్ నెత్తిన చల్లుకున్నారు దేవుళ్ళ పేరు పంపులకు పెట్టి మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ నీళ్ల కోసం ప్రాజెక్టులు కట్టమంటే పైసల కోసం బిఆర్ఎస్ ప్రాజెక్టులు కట్టింది సిఎం రేవంత్ రెడ్డి ఏ ప్రాజెక్టు ప్రారంభించినా శాపనార్థాలు పెట్టడానికి కేటీఆర్ మాట్లాడుతున్నారు 10 ఏళ్లలో ఎందుకు హైదరాబాద్కు నీళ్లు ఇవ్వలేక పోయారు కాంగ్రెస్ అడిగిన ప్రశ్నలకు ఎలా అయినా సమాధానం చెప్పలేరు కానీ కవిత అడిగిన ప్రశ్నలకు అయినా సమాధానం చెప్పండి గోదావరి నీళ్లు మూసీకి తీసుకొని వస్తాం అంటే మీకు ఎందుకు అంత కడుపు మంట నల్గొండ ప్రజలకు మూసీ మురికి నుండి విముక్తి చేస్తాం అంటే ఎందుకు అడ్డం పడుతున్నారు బిజెపి వాళ్ళేమో మూసీలో పడుకుంటారు మూసీ నది మురికి నల్గొండ జిల్లాకు క్యాన్సర్లా ఉంది శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు మీరు కోడ్ చేసుకోవడానికి హక్కు ఎక్కడిది? మీరు కట్టింది ఏమైనా ఉన్నాయి అంటే మేడిగడ్డ,సుందిళ్ల,అన్నారం....అవి కూడ కుంగినాయి కొండపోచమ్మ ప్రాజెక్టు నుండి నీళ్ళు తీసుకుంటే 5 చోట్ల పంపింగ్ చేయాలి. పైగా ఖర్చు ఎక్కువ మల్లన్న సాగర్ నుండి నీళ్లు తీసుకుంటే 2 చోట్ల పంపింగ్ చేయాలి పైగా ఖర్చు తక్కువ 10 ఏళ్లుగా మూసిని అది ఇది చేస్తాం అని ఏం చేశారు? గ్రూప్1 విషయంలో హై కోర్టు పరిధిలో ఉంది TGPSC చూసుకుంటుంది నాగార్జునసాగర్, శ్రీశైలం,శ్రీ రామ్ ప్రాజెక్టులు ఎందుకు కూలలేదు? కాళేశ్వరం ప్రాజెక్టులో బ్యారేజీలు ఎందుకు కూలాయి? రాజశేఖర్ రెడ్డి వచ్చినప్పుడు ఎలా ప్రాజెక్టులు నిండాయో అలానే రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టులు నిండుతున్నాయి మూసి పునర్జీవం కోసం గోదావరి నీటి తరలింపు పై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కవిత కొట్టిన దెబ్బకు కేటీఆర్ ఏదేదో మాట్లాడుతున్నాడు కాళేశ్వరం నీళ్లు అవునా కాదా అని కేటీఆర్ అంటున్నాడు.. తల తోక లేకుండా కాళేశ్వరం కట్టారు. వైఎస్ తుమ్మిడి హెట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ను ప్రారంభించారు. ఆ తర్వాత శ్రీపాద ఎల్లంపల్లి నీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల నుంచి నీరు రానప్పుడు.. గోదావరి నీళ్లు ఎత్తిపోస్తే.. కాళేశ్వరం నీళ్లు ఎలా అయ్యాయి. మేము తలపెట్టిన ప్రాజెక్టులకు విడితి పెంచారు. మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం ఉన్నా.. తుమ్మిడి హెట్టి వద్ద ప్రాజెక్ట్ కట్టే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తుంది. లైఫ్ ల ప్రమేయం తక్కువగా ఉండి కట్టే ప్రయత్నం చేస్తున్నాం. కొండ పోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్ కు నీళ్ళు రావాలంటే.. ఐదు లిఫ్టులు కావాలి. అదంతా డొంక తిరుగుడు.. మల్లన్న సాగర్ నుంచి నేరుగా జంట జలాశయాలకు నీరు అందించవచ్చు. కాళేశ్వరం కొత్త ప్రాజెక్ట్ అంటే మీకంటే తెలివి తక్కువ వాడు ఎవరు లేడు. ప్రజల కోసం ప్రాజెక్టులు కట్టకుండా.. పైసల కోసం ప్రాజెక్టు కట్టరు. చవట,చౌకబారు మాటలు బంద్ చేయండి. హైదరాబాద్ కు గోదావరి నీళ్ల ఎందుకు పదేళ్లలో తేలేదు. కొండపోచ్చమ్మ సాగర్ నుంచి ఫాం హౌస్ కి నీళ్ళు అందించుకున్నారు తప్ప.. గంధమల్ల,బస్వాపూర్ రిజర్వాయర్ కు లింక్ కూడా లేదు. కవిత కామెంట్స్ కి సమాధానం చెప్పాలి. కవిత ను సస్పెండ్ చేశారు.. ఎందుకు సస్పెండ్ చేశారో చెప్పడం లేదు. గోదావరి బేసిన్ లో ఉన్న మూసీ కి గోదావరి నీళ్లు ఇస్తే మీకు ఎందుకు కడుపు మండుతుంది. గోదావరి నీళ్లను పెన్నా బేసిన్ కు తీసుకువెళ్ళే ప్రయత్నం చేశారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ, బిఆర్ఎస్ అడ్డుపడుతుంది. మల్లన్న సాగర్ డెడ్ స్టోరేజ్ నుంచి కూడా త్రాగు నీళ్ళు తీసుకోవచ్చు.. అదే కొండపోచమ్మా ప్రాజెక్ట్ లో 8 %ఁవీజ% ల నీళ్ళు ఉంటే మాత్రమే త్రాగు నీరు డ్రా చేసుకోవచ్చు. కృష్ణ నుంచి హైదరాబాద్ త్రాగు నీరు తీసుకుంటే ఒక లీటర్ కు 48 రూపాయలు అయితే.. గోదావరి నుంచి 4 రూపాయలకు ఒక లీటర్ వస్తుంది అని క్యాబినెట్ ఎస్టిమేట్ చేసింది..

## గ్రూప్-1పై తీర్పు చెంపపెట్టు

### నిరుద్యోగులకు సమాధానం చెప్పాలన్న హరీష్

**హైదరాబాద్,సెప్టెంబర్9 ( వెలుతురు):** గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. లోపభూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. సర్కారు నిర్లక్ష్యానికి నిరుద్యోగులు బలవుతున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కండ్లు తెరవాలని, తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పాలన్నారు. గ్రూప్ 1 పరీక్ష మూల్యాంకనంలో అవకతవకలు.. పరీక్ష కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్ష ఫలితాల్లో అనుమానాలు, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టని అన్నారు. లోప భూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్న రేవంత్ రెడ్డి ఈ కోర్టు తీర్పుకు మీరు చెప్పే సమాధానం ఏమిటని ప్రశ్నించారు. హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడ్డ నీ నిరాక్ష్యానికి విద్యార్థులు, నిరుద్యోగులు బలవుతున్నారు.గప్పాలు కొట్టే కాంగ్రెస్ ప్రభుత్వానికి పరీక్షలు ఎలా నిర్వహించాలి అనే సోయి కూడా లేదు. పరీక్షలు నిర్వహించడం, ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం అంటే విద్యార్థులను, నిరుద్యోగులను రెచ్చగొట్టి చిల్లర రాజకీయాలు చేయడం కాదు రేవంత్ రెడ్డి. ఇప్పటికైనా కండ్లు తెరువు. నీ నిర్లక్ష్య, మోసపూరిత వైఖరికి సిగ్గుతో తలదించుకో. తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పు అంటూ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే గ్రూప్ 1 కేసులో హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు- అని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్నారు. ఈ రోజు నుంచి 8 నెలల లోపు రీ వాల్యూయేషన్ లేదా మెయిన్స్ పరీక్ష తిరిగి పెట్టాలని హైకోర్టు తీర్పునివ్వడం హర్షణీయమని కొనియాడారు. హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుతో న్యాయం నిలబడిందని.. ధర్మం గెలిచిందని ఆయన అన్నారు. ఇది గ్రూప్ 1 బాధితుల, నిరుద్యోగుల విజయమని అన్నారు. గతంలో గ్రూప్ 1 పరీక్షలో




అవకతవకలు జరిగాయని ఇ÷ూ పార్టీ పక్షాన వాస్తవాలు ప్రజలముందు పెట్టానని గుర్తుచేశారు. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడితో టీ-జీపీఎస్సీ తనకు నోటీ-సులు ఇచ్చి గొంతు నొక్కే ప్రయత్నం చేసిందని విమర్శించారు. మరి ఇప్పుడు హైకోర్టు తీర్పునకు ఏం సమాధానం చెబుతారో అని ప్రశ్నించారు. గ్రూప్ 1లో జరిగిన అవకతవకల్లో బాధితులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అడుగడుగునా అండగా నిలిచారని ఏనుగుల రాకేశ్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలను అంగట్లో కూరగాయల లెక్క అమ్ముకోవాలని పన్నిన కుట్రలకు హైకోర్టు అడ్డుకట్ట వేయడం చారిత్రాత్మక తీర్పుగా నిలిచిపోతుందని అభిప్రాయపడ్డారు.

## ఆపరేషన్ సిందూర్‌లో 400 శాస్త్రవేత్తల సేవలు

**- ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ వెల్లడి**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9( వెలుతురు):** ఆపరేషన్ సిందూర్ సమయంలో 400 మంది శాస్త్రవేత్తలు నిరంతరం పనిచేసినట్లు- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ వీ నారాయణన్ వెల్లడించారు. ఎర్త్ అబ్జర్వేషన్, కమ్యూనికేషన్ శాటిలైట్ల పనితీరును పరిశీలిస్తూ.. జాతీయ భద్రత అవసరాలకు అనుగుణంగా ఉపగ్రహాల సమాచారాన్ని అందించినట్లు- చెప్పారు. దిల్లీలో జరిగిన ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ 52వ జాతీయ మేనేజ్‌మెంట్ కన్వెన్షన్‌లో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో అన్ని ఉపగ్రహాలు నిరంతరం కచ్చితత్వంతో పనిచేశాయన్నారు. అవసరమైన సమాచారాన్ని అందించాయి. 400లకు పైగా శాస్త్రవేత్తలు 247, పూర్తి సమయం పనిచేశారు. భూ పరిశీలన, కమ్యూనికేషన్ కు సంబంధించిన ఉపగ్రహాలన్నీ సంపూర్ణ సేవలందించాయని పేర్కొన్నారు. గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటివరకు 7700 క్షేత్రస్థాయి పరీక్షలు పూర్తిచేశామన్నారు. మరో 2300 పరీక్షలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. జాతీయ భద్రత, సరిహద్దు సంక్షోభం వంటి సమయాల్లో అంతరిక్ష రంగం కీలకంగా వ్యవహరిస్తుందన్న విషయం ఆపరేషన్ సిందూర్ సమయంలో మరోసారి స్పష్టమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో విస్తృతంగా డ్రోన్లు, మందుగుండు సామగ్రి భారీ స్థాయిలో వినియోగించడం, దేశీయంగా అభివృద్ధి చేసిన ఆకాశ్‌తీర్ వంటి రక్షణ వ్యవస్థ సామర్థ్యాలను పరిశీలించడంలోనూ ఇస్రో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ఇందుకు సంబంధించి ఆయా శాఖలతో పనిచేస్తోంది.

## రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ

# “ఇందిరమ్మ ఇళ్లు”









**“రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టమైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉన్నాం. పేదలకు అండగా నిలవడం మా ప్రభుత్వ ధ్యేయం. రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం” అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.**



మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..



**కూసుమంచి వెలుతురు సెప్టెంబర్ 09:** మంగళవారం పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాయకన్‌గూడెం గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. నర్సింహులగూడెం గ్రామంలో రూ. 1.33 కోట్లతో కిష్టాపురం-నర్సింహులగూడెం పీఆర్ రోడ్డుకు, కిష్టాపురం గ్రామంలో రూ. 1.61 కోట్లతో కిష్టాపురం -పోచారం పీఆర్ రోడ్డుకు, రూ. 2.40 కోట్లతో కిష్టాపురం-ముత్యాలగూడెం పీఆర్ రోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. జుజ్జులరావుపేటలో రూ. 88 లక్షలతో జుజ్జులరావుపేట ఆర్ అండ్ బి రోడ్డును మల్లాయిగూడెం పీఆర్ రోడ్డుతో కలిపే బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కూసుమంచి జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు.

కూసుమంచి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శాండ్ బజార్‌ను ప్రారంభించారు. “ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే ఒక టన్ను గోదావరి ఇసుకను రూ. 1100కు, ఇతర అవసరాలకు టన్ను రూ. 1300కు అందుబాటులో ఉంచాం” అని మంత్రి తెలిపారు.

అనంతరం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నేలకొండపల్లి మండలానికి చెందిన 42, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 82 మొత్తం 124 మందికి కాటమయ్య రక్షక కిట్లు పంపిణీ చేశారు. కూసుమంచి మండలానికి చెందిన 18 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 20 మంది క్రైస్తవ మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి “గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల 15 వేల కోట్ల రూపాయల అప్పు చేసి పేదలపై భారాలు మోపింది. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని వదిలేసింది. కానీ వేల కోట్లు దండుకోవచ్చని కాళేశ్వరం ప్రాజెక్టును అతి తక్కువ ఖర్చుతో కట్టారు. ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం భిన్నంగా పేదల కోసం నిజాయితీగా పనిచేస్తోంది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం” అని గుర్తు చేశారు. “ఇల్లు అవసరమైన ప్రతి అర్హుడి కల నెరవేర్చే వరకు ప్రభుత్వం వెనుకడుగు వేయదని పొంగులేటి భరోసా ఇచ్చారు.”

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి.



**రంగారెడ్డి జిల్లా. వెలుతురు సెప్టెంబర్ 09:**

మంగళవారం రంగారెడ్డి జిల్లాలోని రాజేందర్ నగర్ ఈవీఎం గోడౌన్స్ ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని గదులను అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భాంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ గోదాము సీల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచి యంత్రాలను పరిశీలించడం జరిగింది. అనంతరం వారి సమక్షంలో సీల్ వేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజేందర్ నగర్ తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జ్ బొమ్మ రాములు, సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం నిత్యం పరితపించిన కవితామూర్తి కాళోజి

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. వెలుతురు సెప్టెంబర్ 09:**



ప్రజల కోసం నిత్యం పరితపించిన కవితా మూర్తి కాళోజి ఆశయాలు భవిష్యత్ తరాలకు ఆదర్శమని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధర్యంలో ఏర్పాటు చేసిన కాళోజీ జయంతిని పురస్కరించుకొని కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ కలెక్టరు మాట్లాడుతూ తెలంగాణ మాండలికానికి నిలువుటెత్తు నిదర్శనం కాళోజీ అని అన్నారు. పుట్టుక నీది, చావు నీది బతుకంతా దేశానిది అన్న కాళోజి మాటలు అందరికి ఆదర్శమని అన్నారు. తెలంగాణ ప్రజల కోసం తన కలం ద్వారా తెలంగాణ భాష, యాస ఎంత మంచిగుంటుందో రాసి మరీ చూపించారని కలెక్టర్ తెలిపారు.

## జన్మనిచ్చేది తల్లిదండ్రులు సమాజం పట్ల బాధ్యతగా ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే






**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. వెలుతురు సెప్టెంబర్ 09:**

జన్మనిచ్చేది తల్లిదండ్రులు సమాజం పట్ల బాధ్యతగా ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, తద్వారా సమాజ నిర్మాతలుగా నిలిచేది కూడా ఉపాధ్యాయులేనని ఎంఎల్సి ఎవిఎన్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా గురుపూజ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఎంఎల్ సి ఎవిఎన్ రెడ్డి, ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్సి ఎవిఎన్ రెడ్డి మాట్లాడుతూ గురువులు ఎక్కడ గౌరవింపబడతారో అక్కడ సమాజ రూపకల్పన జరుగుతుందన్నారు. ఉత్తమ సమాజరూపకర్తలు గురువులేనన్నారు. ఏరంగంలోనైన ప్రతిభావంతులుగా రాణించాలంటే అందుకు కారణం గురువులేనన్నారు. గురువు యొక్క ప్రాముఖ్యతను అందరికి తెలియజేయడానికే ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటా మన్నారు. ఉపాధ్యాయ వృత్తి మీద సమాజం ఆధారపడి ఉంటుందని, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దితేనే సమాజం బాగుంటుందని అన్నారు. ఎంతో మంది టీచర్ల భాగస్వామ్యంతోనే చాలా మంది ఉన్నతమైన పదవులలో ఉన్నారని అన్నారు. ఉపాధ్యాయుడంటే ఒక గ్రంధాలయమని, విద్యార్థిలోని నైపుణ్యాన్ని బయటికి తీసేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. మంచి చెప్పడమే కాకుండా తాము ఆచరిస్తూ ఆదర్శంగా నిలవాలని అన్నారు. విద్యతో పాటు వినయం, సంస్కారం, జ్ఞానాన్ని అందించాలన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ విద్యా పరంగా రాష్ట్ర స్థాయిలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రత్యేక స్థానంలో ఉందని, అందుకు ఉపాధ్యాయులే కారణమని అన్నారు. జిల్లాలో సుమారుగా 500 స్కూల్స్ ఉన్నాయని అందులో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. టీచర్స్ విద్యనందించడంతోపాటు డాటా ఎంట్రీ, ఎలక్షన్ విధులు ఇలా అనేక సందర్భాలలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ తమ సేవలందిస్తారని అన్నారు. మీరు అందించే సేవలకు ధన్యవాదాలు తెలుపుతూ, మీ నుండి ఆశించేది నాణ్యమైన విద్య నందించడమేనని అదనపు కలెక్టర్ అన్నారు. గత సంవత్సరంలో పదవ తరగతిలో కొంతమంది విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషు, మ్యాథ్స్ లో ఫెయిల్ అయ్యారని, ఈ సంవత్సరం అందురు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా కృషి చేయాలని టీచర్లకు సూచించారు. మారుతున్న టెక్నాలజీ ద్వారా వినూత్న పద్ధతులలో విద్యనందించాలని అన్నారు. ప్రభుత్వ బడుల బలోపేతం కోసం సమస్యలతోరండి పరిష్కారంతో వెళ్లండని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. పాఠశాలలలో మౌళిక వసతులు, అదనపు గదుల సమస్యలు ఏవైన తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయులకు అందించే అవార్డులు కొలమానం కాదని, టీచర్లందరు ఉత్సాహంగా విధులు నిర్వహిస్తూ పిల్లలను ఇన్ స్పైర్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ ముందుగా అందరికి గురుపూజా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అత్యంత గౌరవ ప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అదనపు కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను మెమోంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార సామాగ్రిని ఎక్స్పైరీ డేట్ పరిశీలించి జాగ్రత్తలు తీసుకోవాలి



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. వెలుతురు సెప్టెంబర్ 09:**

చిన్నారులకు ఇచ్చే బాలామృతం, పౌష్టికాహార సామాగ్రిని ఎక్స్పైరీ డేట్ పరిశీలించి జాగ్రత్తలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. మంగళవారం శామీర్ పేట్ మండలంలోని ఉప్పర్ పల్లిలోని అంగన్ వాడీ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తాతో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేంద్రంలోని బాలామృతం ప్యాకెట్లను పరిశీలించి ఎక్స్పైరీ డేట్ చేక్ చేసి డేట్ ముగిసే లోపు వినియోగించుకోవాలని, అదనంగా ఉంటే వేరే కేంద్రాలకు ఇవ్వాలని జిల్లా సంక్షేమాధికారికి సూచించారు. వంటగదిని, వంటి సామాగ్రిని కలెక్టర్ పరిశీలించి, గర్భిణులకు, చిన్నారులకు ఏమి ఏమి భోజనం ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అంగన్ వాడీ కేంద్రంలోని పిల్లలు ఆడుకునే ఆట వస్తులను పరిశీలించి, ఎండ తగలకుండా పైన షెడ్ ఏర్పాటు చేస్తే పిల్లలు ఆడుకుంటారని సూచించారు. కేంద్రంలో ఎంత మంది విద్యార్థుల, గర్భిణులు ఉన్నారని ఆరా తీసారు. పిల్లల ఆట వస్తులను పరిశీలించి ఇంకా ఏమైన అవసరమైతే ఏర్పాటు చేస్తామన్నారు. చిన్నారులతో ముచ్చటిస్తూ వారు చదివి వినిపించే ఆటలు, పాటలను కలెక్టర్ విన్నారు. గర్భిణులతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉంటుందని, ఏ టైంకి భోజనం ఇస్తున్నారని ఆరా తీసారు. ఈ పర్యటనలో శామీర్ పేట్ తహాసీల్దార్ యాదగిరిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి శారద, తూంకుంట మున్సిపల్ కమీషనర్ జ్యోతి, అంగన్ వాడీ టీచర్లు, తదితరులు పాల్గొనారు.

## ఏపిని పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబు

**- తెలంగాణ ఎమ్మెల్యే మల్లారెడ్డి**


**తిరుమల,సెప్టెంబర్ 9( వెలుతురు):**

రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు బాగా అభివృద్ధి చేస్తున్నారని తెలంగాణకు చెందిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. అభివృద్ధిని చంద్రబాబు పరుగులు తీయిస్తున్నారన్నారు. మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని ఆయన దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా మీడియాతో మల్లారెడ్డి మాట్లాడారు. ఏపీకి ప్రధాని మోదీ రూ.లక్షల కోట్లు కేటాయిస్తున్నారని చెప్పారు. నా పుట్టినరోజు నాడు ఏటా స్వామి వారి దర్శనానికి వస్తుంటా. గతేడాది యూనివర్సిటీలు కావాలని కోరుకున్నా. దేశంలోనే 3 పెద్ద డీమ్డ్ వర్సిటీ-లు నడిపిస్తున్నా. తెలంగాణలో భారత రాష్ట్ర సమితి హయాంలో పదేళ్లలో దేశంలో ఎక్కడా లేని అభివృద్ధిని కేసీఆర్ చేశారు. హైదరాబాద్‌కు మల్టీ నేషనల్ కంపెనీలను కేటీఆర్ తీసుకొచ్చారు. తెలంగాణలో ప్రస్తుతం రియల్ ఎస్టేట్ పరిస్థితి బాగాలేదు. గతంలో ఏపీలో అమ్మకుని హైదరాబాద్ వచ్చేవారు. ఇప్పుడు పరిస్థితి మొత్తం రివర్స్ అవుతోంది. తెలంగాణ వాళ్లు ఏపీలో ఆస్తులు కొని వ్యాపారాలు చేస్తున్నారు. మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తే పాతరోజులు వస్తాయని మల్లారెడ్డి అన్నారు.

## హైదరాబాద్, విజయవాడల్లో ఓజి ప్రీ రిలీజ్ ఈవెంట్స్

### హైదరాబాద్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా చిరు ?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'ఓజీ' సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ, అభిమానుల్లో ఉత్కంఠ పెరుగుతోంది. యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా, సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఈ నెల 19న విజయవాడ, 21న హైదరాబాద్ లో రెండు భారీ ప్రీ-రిలీజ్ ఈవెంట్లు- నిర్వహించనున్నట్టు- సమాచారం. హైదరాబాద్ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశముందని సినీ వర్గాల్లో బలమైన చర్చ సాగుతోంది. తమ్ముడు పవన్ కళ్యాణ్ సినిమాకు అన్నయ్య చిరంజీవి వస్తే, అది మెగా ఫ్యాన్స్‌కి డబుల్ సెలబ్రేషన్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. చిరు-పవన్ కలిసి చాలా కాలం తరువాత ఒకే వేదికపై కనిపించనుండడం ఈ ఈవెంట్‌కు మరింత ప్రత్యేకతను తెస్తుంది. 'ఓజీ' పై అంచనాలు నేడు దేశీయ మార్కెట్‌లో మాత్రమే కాదు, విదేశాల్లో కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. నార్త్ అమెరికాలో ఇప్పటికే లక్షలాది టికెట్లు అడ్వాన్స్ బుకింగ్‌లో అమ్ముడవుతున్నాయి. అక్కడి డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ఈ ఫిల్మ్ పెద్ద హిట్టు- అని ముందే ఊహిస్తున్నాయి. టీజర్, గ్లింప్స్, సాంగ్స్‌కు భారీ రెస్పాన్స్ రావడం వలన ఈ క్రేజ్ మరింత పెరిగింది. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించనున్నట్టు- సమాచారం. అంతేకాదు, డ్యూయెల్ పాత్ర పోషించినట్టు- ఇండస్ట్రీ టాక్. ఈ చిత్రం ద్వారా పవన్ తన ఫ్యాన్స్‌కి మళ్లీ మాస్ ట్రీ-ట్ ఇవ్వాలని ఫిక్స్ అయిపోయాడు. ఇటీ-వల హరిహర వీరమల్లుతో నిరాశలో ఉన్న అభిమానులు, క్షప ద్వారా ఊపిరి పీల్చుకోవాలని భావిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా చేస్తున్నాయి . ఓజీ బ్యాగ్రౌండ్ స్కోర్ మరో లెవెల్‌లో ఉండబోతుందని టాక్. ఈ సినిమా కోసం థమన్ బాగానే హార్డ్ వర్క్ చేస్తున్నాడట.




## ఎఐ సాయంతో అశ్లీల కంటెంట్

### హైకోర్టును ఆశ్రయించిన నటి ఐశ్వర్యారాయ్

బాలీవుడ్ స్టార్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. తన అనుమతి లేకుండా తన ఫోటోలతో పాటు- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సృష్టించబడుతున్న అశ్లీల చిత్రాలను అడ్డుకోవాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- ఐశ్వర్య పేర్కొంది. అయితే ఈ కేసు నేడు విచారణకు రాగా.. ఐశ్వర్య తరపున వాదించిన సీనియర్ అడ్వకేట్ సందీప్ సేథీ మాట్లాడుతూ.. ఐశ్వర్య రాయ్ చిత్రాలు కానీ, రూపం కానీ ఉపయోగించుకునే హక్కు ఎవరికీ లేదు. ఒక వ్యక్తి ఆమె పేరు ముఖాన్ని ఉపయోగించి ఆఒ ద్వారా డబ్బు సంపాదిస్తున్నాడు అని సేథీ వాదించారు. ఆమె పేరు రూపం ఎవరిదో లైంగిక కోరికలు తీర్చడానికి ఉపయోగించబడుతోంది. ఇది చాలా దురదృష్టకరం అని ఆయన కోర్టు ముందు పేర్కొన్నారు. అయితే ఐశ్వర్య పిటిషన్‌ని విచారించిన జస్టిస్ తేజస్ కరియా దీనిపై ప్రతివాదులకు వ్యతిరేకంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తామని సూచించింది. ఈ కేసు తదుపరి విచారణను నవంబర్ 7న జాయింట్ రిజిస్ట్రార్ ముందుకి.. ఆ తర్వాత జనవరి 15, 2026న కోర్టు ముందుకి వాయిదా వేసినట్లు- హైకోర్టు తెలిపింది.



## సల్మాన్ బ్యాటిల్ ఆఫ్ గల్వాన్

### కల్నల్ సంతోష్ బాబుపాత్రలో కండలవీరుడు




బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న వార్ డ్రామా 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' . ఈ సినిమాకు అపూర్వ లాఖియా దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ బ్యూటీ- చిత్రాంగద సింగ్ కథానాయికగా నటించబోతుంది. సల్మాన్ ఖాన్, చిత్రాంగద సింగ్ కలిసి నటిస్తున్న మొదటి చిత్రం ఇది. భారతదేశం-చైనా సరిహద్దులో 2020లో జరిగిన గల్వాన్ లోయ సంఘటన ఆధారంగా ఈ సినిమా తెరకెక్కబోతుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ప్రారంభించినట్లు- సల్మాన్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. ఇక ఈ చిత్రంలో సల్మాన్ ఖాన్ తెలంగాణకు చెందిన వీర సైనికుడు, గల్వాన్ వీరుడు కల్నల్ సంతోష్ బాబు పాత్రలో నటించబోతున్నట్లు- సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## నాకు విషం ఇవ్వండి.. కోర్టు ఎదుట కన్నడ నటుడు దర్శన్




రేణుకాస్వామి హత్యకేసులో కన్నడ స్టార్ యాక్టర్ దర్శన్ తూగుదీపకు కర్ణాటక హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను సుప్రీంకోర్టు గత నెలలో రద్దు చేసిన విషయం తెలిసిందే. బెయిల్ రద్దు చేసిన గంటల వ్యవధిలోనే దర్శన్‌ను ఆగస్టు 14న మళ్లీ అరెస్ట్ చేశారు. పోలీసులు దర్శన్‌తోపాటు అతని స్నేహితురాలు పవిత్రగౌడను కూడా అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం బెంగళూరు కేంద్ర కారాగారంలో ఉన్నాడు దర్శన్. అయితే ఈ కేసులో మంగళవారం సిటీ సివిల్ అండ్ సెషన్స్ కోర్టు ఎదుట వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యాడు దర్శన్.

## మమ్ములను శతృవుల్లా ఎందుకు చూస్తున్నారు

### మేమేం తప్పు చేశాం.. నటుడు మోహన్ లాల్

అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్ ఇటీవల ఎన్నికయ్యారు. ఆమె కంటే ముందు ఆ పదవిలో ఉన్న మోహన్‌లాల్ తాను రాజీనామా చేసేందుకు దారితీసిన పరిస్థితుల గురించి తాజాగా మాట్లాడారు. తనతో పాటు, తన కార్యనిర్వాహక కమిటీ-లోని ఇతర సభ్యులను చాలామంది శత్రువుల్లా చూస్తున్నారన్నారు. అధ్యక్షుడు అనేది కేవలం ఒక పదవి. ఏదైనా సమస్య వస్తే దానికి అధ్యక్షుడు ఒక్కడే కారణమా? చాలామంది నాపై శత్రుత్వం పెంచుకున్నారు. అలా అని అందరూ నన్ను ద్వేషించారని నేను చెప్పడం లేదు. ఏదేమైనా నన్ను శత్రువులా ఎందుకు చూస్తున్నారో ఇప్పటికీ అర్థంకావడం లేదు. నాతోపాటు- రాజీనామా చేసిన ఇతర వ్యక్తులు తిరిగి కమిటీ-లోకి వస్తారా, లేదా అనేది పూర్తిగా వారి నిర్ణయం. అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్‌ను ఎన్నుకోవడం గొప్ప విషయం. ఎందుకంటే గతంలో మహిళలు చర్చించలేకపోయిన విషయాలు ఇప్పుడు వారు సంకోచం లేకుండా చర్చించుకోవచ్చు. 'అమ్మ'కు సపోర్ట్ ఇవ్వడానికి నేనెప్పుడూ సిద్ధంగానే ఉంటాను అని తెలిపారు. ఇక అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్‌కు నాయకత్వం వహించడానికి యువకులు ఎందుకు ముందుకురావడం లేదనే ప్రశ్నకు మోహన్‌లాల్ సమాధానమిచ్చారు. 'యువకులు ముందుకురావాలని మనం అనుకుంటే సరిపోదు. వారు బాధ్యత తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. బహుశా వారికి అంత సహనం లేదేమో' అని తెలిపారు.



మలయాళ చిత్ర పరిశ్రమపై జస్టిస్ హేమ కమిటీ- గతేడాది ఓ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ చిత్ర సీమలో పనిచేసే మహిళలు క్యాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని ఆ నివేదికలో హేమ కమిటీ- పేర్కొంది. దీంతో అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అప్పటి అధ్యక్షుడు మోహన్‌లాల్ రాజీనామా చేశారు. ఆయనతో పాటు 17 మంది సభ్యులు ఉన్న మొత్తం పాలక మండలి తమ పదవుల నుంచి వైదొలిగింది.

## యాక్సిడెంట్ వార్తలు అబద్దం: నటి కాజల్



అగ్ర కథానాయిక కాజల్ అగర్వాల్‌కు యాక్సిడెంట్ అయిందని పరిస్థితి విషమంగా ఉందంటూ సోషల్ మీడియాలో కొన్ని వార్తలు వచ్చాయి. తాజాగా వాటిపై కాజల్ స్పందించారు. తాను క్షేమంగానే ఉన్నానని ఆ వార్తలన్నీ రూమర్స్ మాత్రమేనని చెప్పారు. కాజల్‌కు యాక్సిడెంట్ అయిందనే వార్తలు సోమవారం సాయంత్రం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఆందోళన చెందిన అభిమానులు ఆమెను ట్యాగ్ చేస్తూ పోస్ట్‌లు పెట్టారు. దీనిపై కాజల్ స్పందిస్తూ ఈ వార్తలను ఖండించారు. నిజం చెప్పాలంటే అవి చూసి నేను నవ్వుకున్నాను. ఎందుకంటే ఇంతకుమించిన ఫన్నీ న్యూస్ ఉండదు. అవన్నీ పూర్తి అవాస్తవం. దేవుడి దయ వల్ల నేను క్షేమంగా, సురక్షితంగా ఉన్నాను. ఇలాంటి తప్పుడు వార్తలు నమ్మొద్దు, ప్రచారం కూడా చేయొద్దని మీ అందరినీ అభ్యర్థిస్తున్నాను. ఇలాంటి ఫేక్ న్యూస్‌లను షేర్ చేసే బదులు ఏవైనా నిజమైన వార్తలను నలుగురితో పంచుకోండి అంటూ నోట్ విడుదల చేశారు.

## క్రిష్-4 సీరిస్‌కు రెడీ అంటున్న హృతిక్

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ నటించిన చిత్రాల్లో 'క్రిష్' విశేష ఆదరణను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి కొనసాగింపుగా 'క్రిష్ 3' తెరకెక్కి మంచి విజయాన్ని అందుకుంది. ఈ ఫ్రాంచైజీలోనే 'క్రిష్ 4' రానుంది. దీనికి హృతిక్ రోషన్ దర్శకత్వం వహించనున్నారు. అయితే భారీ బడ్జెట్ కారణంగా దీని షూటింగ్‌ను ప్రారంభించలేకపోతున్నట్లు- హృతిక్ తండ్రి రాకేశ్ రోషన్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. తాజాగా దీనిపై ఆయన అప్‌డేట్ ఇచ్చారు. బడ్జెట్‌పై అవగాహన వచ్చిందన్నారు. తాము ఎంత ప్రయత్నించినా ఈ సినిమాకు బడ్జెట్ సమకూరడం లేదని అందుకే ఇది ఆలస్యమవుతోందని గతంలో రాకేశ్ తెలిపారు. నాలుగో భాగాన్ని మరింత గ్రాండ్‌గా తీయాలని ఒకవేళ బడ్జెట్ తగ్గించాలని చూస్తే.. ఈ చిత్రం ఓ సాధారణ కథలా అయిపోతుందని చెప్పారు. తాజాగా దీనిపై ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'స్క్రిప్ట్ రాయడానికి పెద్దగా సమయం పట్టదు. కానీ, బడ్జెట్ విషయంలో ఒత్తిడి వల్లే ఇన్ని రోజులు ముందుకువెళ్లలేకపోయాం. ఇప్పుడు ఈ సినిమాకు ఎంత బడ్జెట్ అవుతుంది అనే దానిపై మాకు అవగాహన వచ్చింది. ప్రస్తుతం దీని పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రీ ప్రొడక్షన్ పనులకు ఎక్కువ సమయం ప-÷-టటొ-చ్చు. వచ్చే ఏడాదిలో చిత్రీకరణను ప్రారంభిస్తాం. 2027లో దీన్ని మీ ముందుకు తీసుకురావాలని భావిస్తున్నామని తెలిపారు. 'క్రిష్' సిరీస్ చిత్రాలకు దర్శకత్వం వహించిన రాకేశ్ రోషన్ నాలుగో భాగానికి కూడా తెరకెక్కించనున్నారని గతంలో వార్తలు వచ్చాయి. వాటికి చెక్ పెడుతూ తన కుమారుడు హృతిక్ రోషన్ దర్శకత్వంలో 'క్రిష్ 4' వస్తుందని తెలిపారు. ఇక ఈ సిరీస్ చిత్రాలు వరుసగా 2003, 2006, 2013 సంవత్సరాల్లో విడుదలైన విషయం తెలిసిందే.



# పాట్నా-ఢిల్లీ మధ్య వందేభారత్ స్లీపర్ ట్రైన్

**- బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్లాన్**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్9( వెలుతురు):**

వందేభారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ రైలును భారతీయ రైల్వేశాఖ ప్రారంభించ నున్నది. ఢిల్లీ నుంచి పాట్నా మధ్య తొలి వందేభారత్ స్లీపర్ రైలును ప్రారంభించేందుకు ఆ శాఖ ఏర్పాట్లు- చేస్తున్నది. ఈ రైలు ప్రయాగ్‌రాజ్ మీదుగా వెళ్తుంది. అయితే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వందేభారత్ స్లీపర్ రైలును ప్రవేశపెట్టేందుకు రైల్వేశాఖ భావిస్తున్నట్లు- తెలుస్తోంది. నవంబర్ 22వ తేదీన ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగుస్తుంది. అయితే ఆ తేదీలోగానే ఎన్నికల కమిషన్ ఎన్నికల పక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. నవంబర్ 15లోగా ఎన్నికలు జరగడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటి వరకు కేవలం డే జర్నీ వందేభారత్ రైళ్లను మాత్రం నడుస్తున్నాయి. అయితే వందేభారత్ స్లీపర్ రైళ్ల వల్ల రాత్రి జర్నీ కూడా సుఖంగా సాగనున్నది. దీపావళి సీజన్ సందర్భంగా ఆ రైళ్లను ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఢిల్లీ, పాట్నా మధ్య ప్రయాగ్‌రాజ్ మార్గంలో వెళ్లే వందేభారత్ రైలు కేవలం 11.5 గంటల్లో తన జర్నీ పూర్తి చేస్తుంది. అయితే ఇదే మార్గంలో వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్‌కు 23 గంటల సమయం పడుతోంది.బీఎంఈఎల్ కంపెనీ వందేభారత్ స్లీపర్ రైలును ఉత్పత్తి చేస్తున్నంది. ప్రస్తుతం రాజధాని ఎక్స్‌ప్రెస్, తేజస్ ఎక్స్‌ప్రెస్‌లో ఉన్న ట్రావల్ ఆప్షన్ల కంటే ఆధునిక రీతిలో వందేభారత్ స్లీపర్ రైలును ప్రవేశపెడుతున్నారు. ఆ రైలు గంటకు సుమారు 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. వందేభారత్ స్లీపర్ రైళ్లలో కేవలం 16 కోచ్‌లు ఉంటాయి. వీటిల్లో 11 ఏసీ-3 -టైర్ కోచ్‌లు, రెండు ఏసీ 2 -టైర్, ఓ ఏసీ ఫస్ట్‌క్లాస్ కోచ్ ఉంటుంది. సెన్సార్ ఆధారిత ఇంటర్ కమ్యూనికేషన్ డోర్లు ఉన్నాయి.

# అల్లు బిజినెస్ పార్కులో పెంట్ హౌజ్ నిర్మాణం

**- అక్రమ నిర్మాణంపై జీహెచ్ఎంసీ నోటీసులు**



**హైదరాబాద్,సెప్టెంబర్9( వెలుతురు):**

ఒకవైపు పుష్ప 2 వివాదం ముగిసింది అనుకునేలోపే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి అల్లు ఫ్యామిలీకి మరో షాక్ తగిలింది. ఇటీవల అమ్మ మరణించి బాధలో ఉన్న ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌కి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేశారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లో ఉన్న ఆయనకు చెందిన అల్లు బిజినెస్ పార్క్‌పై ఈ చర్యలు తీసుకున్నారు. ఈ భవన నిర్మాణానికి నాలుగు అంతస్తుల వరకు మాత్రమే జీహెచ్ఎంసీ అనుమతులు ఇచ్చింది.. అయితే, తాజాగా భవనంపై అదనంగా ఒక పెంట్‌హౌస్‌ను నిర్మించారని అధికారులు ఇటీవలే గుర్తించారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, అనుమతులు లేని ఆ నిర్మాణాన్ని ఎందుకు కూల్చివేయకూడదో వివరించాలని కోరుతూ సర్కిల్-18 అధికారులు అల్లు అరవింద్‌కు షోకాజ్ నోటీసు పంపారు. అల్లు ఫ్యామిలీ వ్యాపార కార్యకలాపాలకు కేంద్రంగా ఉండనున్న ఈ అల్లు బిజినెస్ పార్క్ నిర్మాణ పనులు 2023 నవంబర్‌లో ప్రారంభమయ్యాయి. దివంగత నటు-డు అల్లు రామలింగయ్య 101వ జయంతి సందర్భంగా ఈ ప్రాజెక్టును మొదలుపెట్టారు. గీతా ఆర్ట్స్, అల్లు ఆర్ట్స్ వంటి సంస్థల కార్యాలయాలు ఈ భవనంలో ఉండనున్నాయి. అయితే, అక్రమ నిర్మాణాల కారణంగా ఈ భవనం ఇప్పుడు వివాదంలో చిక్కుకుంది. అయితే ఈ నోటీ-సులపై పలువురు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే అల్లు ఫ్యామిలీని టార్గెట్ చేస్తుందని కామెంట్లు- పెడుతున్నారు.

# బైక్‌ను ఢీకొన్న లారీ

**- దంపతులు అక్కడిక్కడే మృతి**

**ఖమ్మం,సెప్టెంబర్9( వెలుతురు):**

ఖమ్మం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో దంపతులు దుర్మరణం చెందారు. ఎర్రుపాలెం మండలంలోని తక్కెళ్లపాడు గ్రామ సమీపంలో లారీ ఢీకొని బైక్ పై వెళుతున్న భార్యాభర్తలు మృతి చెందారు. ఈసంఘటన మంగళవారం చోటు-చేసుకుంది. మృతులు ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గని ఆత్కూర్ గ్రామానికి చెందిన దామినేని శ్రీనివాసరావు (54), దామినేని రజిని కుమారి(50)గా గుర్తించారు. వీరు తక్కెళ్లపాడు నుండి బైక్ మీద ములుగుమాడు వైపు వెళ్లే క్రమంలో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో భార్యాభర్తలు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మృతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.


## జగన్ సీమ ద్రోహిగా మిగిలిపోవడం ఖాయం

**- ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

**అమరావతి,సెప్టెంబర్9( వెలుతురు):**



మాజీ సీఎం జగన్ రాయలసీమ ద్రోహిగా మిగిలిపోయారని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. రాయలసీమలో జగన్‌కు ఒక్క ఓటు కూడా రాదని వ్యాఖ్యానించారు. రైతుల ముసుగుతో అన్నదాతలను వైకాపా దగా చేస్తోందని విమర్శించారు. యూరియా సంక్షోభం సృష్టించేందుకు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. రైతు సమస్యలపై చర్చించే ధైర్యం ఉంటే వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. అసెంబ్లీలో అడుగుపెడితే ఆ పార్టీకి గంట సమయం ఎక్కువ ఇచ్చేందుకు సిద్ధమన్నారు. సంక్షోభాలను అవకాశంగా మలచుకోవడంలో సీఎం చంద్రబాబును మించినవారు లేరని ప్రశంసించారు. కరవు సీమలో కియా కార్లను పరుగెత్తించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. హంద్రీనీవాలో నీళ్లు పారించి సస్యశ్యామలం చేశారన్నారు. రానున్న రోజుల్లో రాయలసీమలో వైకాపా జీరోకి పడిపోనుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల దెబ్బ నుంచి వైకాపా ఇంకా కోలుకోలేదు. సూపర్ 6.. సూపర్ హిట్ సభకు అనంతపురం ఆతిథ్యం ఇవ్వడం సంతోషం. జగన్ అరాచకాలపై ప్రజలకు ఇంకా కోపం పోలేదని సురేంద్రబాబు అన్నారు.




# తెలంగాణలోనే అతిపెద్ద మారణకాండ..

*ఒక్క రోజే 200 మంది హత్య, గ్రామంలో రజాకార్లు చేసిన మొత్తం హత్యలు 350. జరిగిన గ్రామం గుండ్రాంపల్లి నిజాం ప్రైవేట్ సైన్యం రజాకార్ల అరాచకాలను ఎదిరించిన గ్రామం. రజాకార్లు సృష్టించిన మారణహోమానికి సజీవసాక్ష్యం గుండ్రాంపల్లి.*

Part-7

నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై చౌటుప్పల్ దాటిన తర్వాత ఈ గ్రామం ఉంటుంది. ఊరిలో ఒక మసీదు ఉన్నది. ఈ మసీదు ముందే ఖాశింరజ్వీ నాయకత్వంలో రజాకార్లు వందల మంది గ్రామస్తులను ఊచకోత కోశారు. సయ్యద్ మక్బుల్ అనేవాడు బతకటానికి గుండ్రాంపల్లికి వలసవచ్చి మజ్లిస్ (MIM) పార్టీలో చేరి, 50 మందితో దళాన్ని ఏర్పాటు చేసుకొని, గుండ్రాంపల్లితో పాటు, చుట్టుపక్కల గ్రామాలపై దాడి చేసి, అత్యాచారాలు, హత్యలు,దోపిడీలు చేసేవాడు. వాడు చేసిన దౌర్జన్యాలు, మహిళలపై అత్యాచారాలకు లెక్కలేదు.అడ్డువచ్చే వారిని నిర్దాక్షిణ్యంగా నరికిచంపేవాడు. ఇద్దరు గర్భిణీలను చంపి తన ఇంటికి కట్టిన పునాదిలోనే పాతిపెట్టాడని గ్రామస్థులు చెప్తారు. వాడి అరాచకాలను సహించలేని గ్రామస్థులు, మక్బూల్ ఇంటిపై చేసిన దాడిలో మక్బూల్ భార్య, కూతురు చనిపోయారు. దీనితో రెచ్చిపోయిన మక్బూల్ ఖాశిం రజ్వీకి సమాచారం ఇచ్చాడు. వందలాది రజాకార్లు గ్రామాన్ని చుట్టుముట్టి కనపడ్డవారినందరినీ ఊచకోత కోశారు. ఆ ఒక్కరోజే 200 మందికి పైగా చనిపోయారు.. శవాలను మసీదు పక్కనే ఉన్న బావిలో వేసి, ఆ ఊరిలోని వృద్ధులు, మహిళలతోనే బావిని పూడ్పించారు.. ఈ సంఘటన తర్వాత మళ్ళీ దాడి చేసి తనను చంపేస్తారని, దోచుకున్న డబ్బుతో ఊరు వదిలి పారిపోయాడు మక్బుల్... మొత్తం 350 మందికి పైగా గ్రామస్తులు బలి అయినారని చెప్తారు.. గ్రామస్తులు ఊరిలో అమరవీరుల స్మారక స్థూపాన్ని నిర్మించుకున్నారు..




# తెలుగు సాహితీ ద్రష్ట విశ్వనాథ

**- కవి సామ్రాట్ జయంతి**

**విజయవాడ,సెప్టెంబర్9( వెలుతురు):**

తెలుగుభాషకు నిధిలాంటి వారు విశ్వనాథగారు. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గురించి తెలియని తెలుగువారు ఉండరు. సెప్టెంబరు 10, 1895లో ఆయన కృష్ణా జిల్లాలో జన్మించారు. ఆయన రచించిన వేయిపడగలు నవల ఎంతో ప్రాచుర్యం పొందింది. దానిని దివంగత ప్రధాని పివి నరసిహారావు హిందీలోకి సహస్ర ఫణ్ పేరుతో అనువందించాక మరింత ప్రాచర్యం దక్కింది. కవి సామ్రాట్' విశ్వనాథ వారు తన రచనలలో కవిత్వం, నవలలు, నాటకీయ నాటకం, చిన్న కథలు, ప్రసంగాలు ఉన్నాయి. చరిత్ర, తత్వశాస్త్రం, మతం, సామాజిక శాస్త్రం, రాజకీయ శాస్త్రం, భాషాశాస్త్రం, మనస్తత్వశాస్త్రం, స్పృహ అధ్యయనాలు, జ్ఞాన శాస్త్రం, సౌందర్యం, ఆధ్యాత్మికత వంటి అనేక రకాల విషయాలను కవర్ చేస్తుంది. ఈయన తిరుపతి వెంకట కవులు ద్వయానికి చెందిన ప్రముఖ తెలుగు రచయిత చెళ్లపిళ్ల వెంకట శాస్త్రి విద్యార్థి. విశ్వనాథ ఆధునిక, శాస్త్రీయ శైలిలో, సంక్లిష్ట రీతుల్లో రాశారు. ఆయన ప్రసిద్ధ రచనలలో శ్రీమద్రామాయణ కల్పవృక్షం, కిన్నెరసాని పాటలు (మత్స్యకన్య పాటలు),వేయిపడగలు నవల ఉన్నాయి. అనేక అవార్డులలో, ఆయన 1971లో పద్మభూషణ్ పురస్కారం, తెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠ అవార్డును అందుకున్నారు. 20వ శతాబ్దంలోని ఆంధ్ర సాహిత్యంనకు, ప్రత్యేకించి సంప్రదాయ




సాహిత్యమునకు పెద్ద దిక్కు. అతను చేపట్టని సాహిత్య పక్రియ లేదు - కావ్యాలు, కవితలు, నవలలు, నాటకలు, పద్యకావ్యాలు, ప్రయోగాలు, విమర్శలు, వ్యాసాలు, కథలు, చరిత్రలు - అతను పాండిత్యము, ప్రతిభలు జగమెరిగినవి. విశ్వనాథ మాట్లాడే వెన్నెముక అని శ్రీశ్రీ అభివర్ణించారు. 'ఆధునికాంధ్ర జగత్తులో విశ్వనాథ ఒక విరాణ్మూర్తి. వచన కవిత్వం వినా అతను చేపట్టని సాహితీ పక్రియ లేదు. పట్టింది బంగారం చేయని పట్టూ లేదు. గేయం వ్రాసినా, పద్యం రచించినా, ముక్తం వ్రాసినా, మహా కావ్యాన్ని రచించినా విశ్వనాథ కృతిలో అతనుదైన ఒక వ్యక్తిత్వం ప్రతిబింబిస్తుంది. వాక్కులో, వాక్యంలో, శబ్దంలో, సమాసంలో, భావంలో, భావనలో, దర్శనంలో, విమర్శనంలో, భాషణంలో, భూషణంలో ఒక వైలక్షణ్యం వెల్లివిరుస్తుందని ఆచార్య జివి సుబ్రమణ్యం అనేవారు.తెలుగుతనమన్నా, తెలుగు భాష అన్నా విశ్వనాథకు ప్రత్యేక అభిమానం. ఆంధ్ర పౌరుషం, ఆంధప్రశస్తి అతను మొదటి రచనలలోనివి. విశ్వనాథ రచనలలో అతని పాండిత్యమే కాక, రచనాశిల్పం, పాత్ర చిత్రణ, చారిత్రక అవగాహన అద్భుతంగా కనిపిస్తుంటాయి. తన రచనలలో శ్రీమద్రామాయణ కల్పవృక్షంనకు జ్ఞానపీఠ అవార్డు లభించినది. ఇది తనకు వ్యక్తిగతంగా ఎంతో తృప్తినిచ్చిందని చెప్పారు. తమిళనాడులోని మదురై ప్రాంతం నేపథ్యంలో వచ్చిన నవల 'ఏకవీర'ను పుట్టపర్తి నారాయణాచార్యులు మళయాళంలోనికి, అంబటిపూటి హనుమయ్య తమిళంలోనికి అనువదించారు. ఏకవీర సినిమా కూడా వచ్చింది.


# ఉపరాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్

**- తొలి ఓటు వేసిన ప్రధాని మోడీ**

**- వీల్‌ఛైర్‌లో వచ్చి ఓటేసిన మాజీప్రధాని దేవేగౌడ**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్9( వెలుతురు):**

నూతన ఉప రాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ ఉదయం ప్రారంభమైంది. మంగళవారం ఉదయం 10 గంటలకు పార్లమెంటు నూతన భవనంలోని వసుధ ఎఫ్ 101లో సందడిగా ప్రారంభమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేశారు. ఆ వెంటనే ఆయన వరద బాధత రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌కు బయలుదేరారు. అనంతరం రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఓటేశారు. పార్లమెంటు ఉభయ సభల ఎంపీలు తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ క్యూలో నిలబడి ఓటు వేయడం అందర్నీ ఆకట్టుకుంది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేతలు జైరామ్ రమేష్, శశిథరూర్ తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ వీల్‌చైర్‌పై పార్లమెంటుకు వచ్చి ఓటు వేశారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, అర్జున్ రామ్ మేఘ్వాల్, కిరణ్ రిజిజు, చిరాగ్ పాశ్వాన్, కిషన్ రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాజ్యసభ డిప్యూటీ- చైర్‌పర్సన్ హరివంశ్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్, ఎస్పీ నేత రామ్‌గోపాల్ యాదవ్ తదితర ప్రముఖులు ఓటు- హక్కును వినియోగించుకున్నారు. వివిధ కారణాల రీత్యా ఓటింగ్‌ను బాయ్‌కాట్ చేస్తున్నట్టు భారత్ రాష్ట్ర సమితి, బిజూ జనతాదళ్ , శిరోమణి అకాలీదళ్ ప్రకటించాయి. బీఆర్ఎస్‌కు నలుగురు రాజ్యసభ ఎంపీలు, బీజేడీకి ఏడుగురు రాజ్యసభ ఎంపీలు, శిరోమణి అకాలీదళ్‌కు ఒక ఎంపీ ఉన్నారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఈ




ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఈ పదవి కోసం ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిలు పోటీ-పడుతున్నారు. పార్లమెంట్ ఉభయసభలకు ప్రాతినిధ్యం వహించే మొత్తం సభ్యుల సంఖ్య 788 అయినప్పటికీ ఏడు స్థానాలు ఖాళీ కావడం వల్ల ప్రస్తుతం 781 మందే ఉన్నారు. ఎన్డీయేకి 425 మంది సభ్యుల బలం ఉంది. వైకాపా, ఇతర పార్టీల మద్దతు కలిపితే ఆ సంఖ్య 438కి మించే అవకాశం కనిపిస్తోంది. ప్రతిపక్ష కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 314 మంది ఎంపీల మద్దతు ఉంది. ఈ సంఖ్య పెద్దగా మారే సూచనలు లేవు. ఎన్డీయే అభ్యర్థి గెలుపు లాంఛనమని తెలిసినా ప్రతిపక్షాలు ఈ ఎన్నికలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని రంగంలోకి దించాయి. రాజ్యాంగం, ప్రజాస్వామ్య రక్షణ కోసం పార్టీలకు అతీతంగా ఆయనకు ఓటేయాలని విస్తృత ప్రచారం చేశాయి. ఎన్డీయే అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్ హడావుడి లేకుండా తన పని తాను చేసుకుంటూ వెళ్లారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో రహస్య ఓటింగ్ విధానాన్ని అనుసరిస్తారు. రాజ్యసభ, లోక్‌సభ సభ్యులతో కూడుకున్న ఎలక్టోరల్ కాలేజీలో ఎంపీలు తమకు నచ్చిన వారికి ఓటు- వేసే వెసులుబాటు- ఉంటుంది. పార్టీలకు అతీతంగా ఎంపీలు ఓటు వినియోగించుకోవాలని విపక్ష అభ్యర్థి ప్రచారం చేయడంతో ఉప రాష్ట్రపతి ఎన్నికపై కాస్త ఉత్కంఠ నెలకొన్న సంగతి తెలిసిందే.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com